# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 20, మార్చి 2024 16 పేజీలు


## భూ సర్వే ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలి

- సర్వే అధికారుల సమీక్షలో జిల్లా కలెక్టర్



2లో...

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: వరంగల్-మంచిర్యాల మధ్య నాలుగు లైన్ల గ్రీన్ ఫీల్డ్ కారిడార్ జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ చేపట్టేందుకు భూ సర్వే నిర్వహించి శనివారం లోగా సంబంధిత నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.



### రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 33

సహర్

ఉ॥ 05 : 07

# నిరుద్యోగుల వేట..

# ఉద్యోగాల బాట



2 లో..

గ్రంథాలయంలో పుస్తకాలతో నిరుద్యోగుల కుస్తీ

పెరుగుతున్న మహిళల సంఖ్య

కాలక్షేపం మరిచి పుస్తక పఠనం

నిత్యం 150 మందికి పైగా సందర్శకులు

ఏసి గదిలో విద్యార్థుల పఠనం

అదనంగా సౌకర్యాలు కల్పించాలి

చొప్పదండి ప్రభాతవార్త: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పలు ఉద్యోగాల భర్తీకి ప్రకటనలు విడుదల చేయడంతో నిరుద్యోగ విద్యార్థులు వారి భవిష్యత్తుకు వేట మొదలు పెట్టారు. ఉద్యోగాలు సాధించాలనే బాటలో వారు ప్రయాణిస్తున్నారు. పలువురు ఉద్యోగాలకు భర్తీ చేసుకున్న అభ్యర్థులు నిత్యం గ్రంథాలయాన్ని సందర్శించి పుస్తకాలతో కుస్తీ పడుతూ వారిలో ఉన్న పరిజ్ఞానాన్ని పెంపు చేసుకుంటున్నారు.

ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ నియామక నోటిఫికేషన్‌ను, టెట్ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు.




2లో...

## ఎన్నికల నియమావళి పాటించాలి

- సింగిల్ విండో పద్ధతిలో పార్టీలకు అనుమతులు
- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : భారత ఎన్నికల కమీషన్ లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు అనౌన్స్‌మెంట్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో కోడ్ అమలులోకి వచ్చినదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. మంగళవారం రోజున ఐడివోసి మిని సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిదులతో సమావేశం నిర్వహించారు.



11 లో..

## వడగళ్ల వాన బీభత్సం



ముస్తాబాద్, ప్రభాతవార్త: సోమవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు ముస్తాబాద్ మండలంలో వడగళ్ల వాన బీభత్సవం సృష్టించింది.

భారీగా వీచిన ఈదురు గాలులు

ఉరుములు, మెరుపులతో కూడిన భారీ రాళ్ల వర్షం

కరెంట్ ఫోల్ విరిగి వ్యక్తిపై పడటంతో మృతి

నేలకొరిగిన భారీ వృక్షాలు - భారీగా పంట నష్టం

రైతుల కంట కన్నీరు - పరామర్శించిన నాయకులు

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

వివరాలు అడిగి తెలుసుకున్న పమేల సత్పతి

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న 10వ తరగతి పరీక్షలలో భాగంగా మంగళవారం రెండోరోజు కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.



2 లో..

# పదవ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

మొదటి పేజీ తురువాయి..

అన్ని గదులను తిరుగుతూ పరీక్షలు రాస్తున్న విద్యార్థుల తీరును పరిశీలించారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థినీ, విద్యార్థులకు కల్పించిన వసతి సౌకర్యాలను కలెక్టర్ పరీక్ష కేంద్రం సూపరిండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పాఠశాల పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వేసవి ఎండను దృష్టిలో పెట్టుకుని, పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించాలన్నారు. పరీక్షలు రాస్తున్న 10వ తరగతి విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసి, పాఠశాల పేరును, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తేవాలని ఆమె కోరారు. పలు గదులలో విద్యార్థులు పరీక్షలు రాస్తున్న తీరుతెన్నులను కలెక్టర్ అరగంటపాటు పరిశీలించారు. ఎంతమందికి పరీక్ష రాస్తున్నారు.. ? ఎంతమంది హాజరైయ్యారు...? ఎమైన ఇబ్బందులు ఉన్నాయా..? అని పరీక్ష కేంద్రం చీఫ్ సూపరిండెంట్‌ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకుని, పరీక్షలు రాసిన తర్వాత విద్యార్థులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించాలని అధికారులకు సూచించారు. దీని వల్ల విద్యార్థులకు నిరసం నుంచి ఉపశమనం కలుగుతుందని, బలం చేకూరుతుందని ఆమె పేర్కొన్నారు. పరీక్ష కేంద్రంలో టాయిలెట్‌లను



ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని కోరారు. కేంద్రంలో సీసి కెమెరాల పనితీరును కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. పరీక్షలు జరిగే సమయంలో సంబంధించిన అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డివో రమేష్ బాబు, తహసిల్దార్ విజయ్‌కుమార్, చీఫ్ సూపరిండెంట్ దేవారం మేరి శోభారాణి, డిఈవో వి సత్యనారయణ, ఎడివో బొప్పరాజు రమేష్, ఇన్విజిలేటర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి పాటించాలి

మొదటి పేజీ తురువాయి..

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లోకసభ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమీషన్ ప్రకటించిన దరిమిలా రాజకీయ పార్టీలు వారి ప్రచారం నిర్వహణలో భాగంగా ప్రచార వాహన,మైకు,ఇతరత్రా అనుమతిలకు సింగిల్ విండో పద్దతిలో సువిధ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా కరపత్రాలు,ఫ్లెక్సీలు,ఇతర ప్రచార సామాగ్రిల అనుమతులకు మీడియా సర్టిఫికేట్స్ అండ్ మానిటరింగ్ కమిటీకి ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 7,09,311 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు.ఇందులో 3,40,627 మంది పురుషులు,3,68,650 మంది స్త్రీలు,34 మంది థర్డ్ జెండర్‌లు ఉన్నారని తెలిపారు.దివ్యాంగులు 31,954 మంది ఉన్నట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 785 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని,ఇందులో పట్టణ ప్రాంతాలలో 201,గ్రామీణ ప్రాంతాల్లో 584 కేంద్రాలు ఉన్నాయని వివరించారు.కలెక్టరేట్‌లో జిల్లా కంట్రోల్ రూం నిరంతరంగా పనిచేస్తుందని తెలిపారు.అత్యవసర,ఇతర సేవలకు 18004257620 కంట్రోల్ రూం నెంబర్‌కు,1959 హెల్ప్ లైన్‌కు ఫోన్‌చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. మాడల్ కోడ్ అమలుకు 18 ఫ్లయింగ్ స్క్వాడ్,18 స్టాటిస్టిక్ సర్వైలెన్స్ టీమ్‌లు, 18 మాడల్ కోడ్ అధికారులు,6 వీడియో వీవింగ్ టీమ్‌లు,91 సెక్టరల్ అధికారులను నియమించామని,7 అంతర్ జిల్లా చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు రాజకీయ




పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు.ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ రాజకీయ పార్టీల వారి ప్రచారం కోసం అవసరమైన అనుమతులు పొందాలని,జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఓటరు ఎలాంటి ప్రలోభాలకు గురి చేయకూడదు అని అన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అంతకుముందు మాస్టర్ ట్రైనర్ పడాల తిరుపతి,పవర్ పాయింట్ ద్వారా ఎన్నికల ప్రవర్తన నియమావళి, అనుమతులు,వంటి అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు దివాకర్,రాంబాబు,ఆర్డీవోలు మధుసూదన్, ఆనంద్‌కుమార్, డిప్యూటీ సిఈవో రఘువరన్,రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగుల వేట.. ఉద్యోగాల బాట

మొదటి పేజీ తురువాయి..

అలాగే గ్రూపు-1, గ్రూపు-2, గ్రూపు-3, గ్రూపు-4ఉద్యోగాలతోపాటు హస్టల్‌వేల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగాలకు, డిఎఒ ఉద్యోగాలకు టెట్ పరీక్షకు ప్రభుత్వం నోటిఫికెషన్‌విడుదల చేసింది. అలాగే కేంద్ర ప్రభుత్వం ఆర్‌పిఎఫ్‌లో ఎస్సై, కానిస్టెబుల్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్‌విడుదల చేయగా తపాల శాఖలో కూడా పలు పోస్టులు భర్తీ చేయడానికి నోటిఫికేషన్లు విడుదల అయ్యాయి. ఈ నేపథ్యంలో ఉద్యోగాల సాధనలో విజయాన్ని కైవసం చేసుకోవాలని నిరుద్యోగ అభ్యర్థులు గట్టి పట్టుతో పుస్తక పఠనంలో నిమగ్నమౌతున్నారు. చొప్పదండి పట్టణంలోని గ్రంథాలయాన్ని అధునికరించిన గ్రంథాలయం ఈ గ్రంథాలయంలో అభ్యర్థులు పఠించే గదిలో ఏసిని ఏర్పాటు చేశారు. వచ్చిన పాఠకులకు త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. చొప్పదండి పట్టణంలోని గ్రంథాలయానికి ప్రతిరోజు సందర్శకులు 100 నుండి 150 మంది వరకువచ్చి నిత్య పఠనంచేసుకుంటున్నారు. పుస్తకాలతోపాటు అన్నిదినపత్రికలను వారు చదువుతు విజ్ఞానాన్ని పెంపు చేసుకుంటున్నారు. గ్రంథాలయంలో వారికి కావల్సిన పుస్తకాలను గ్రంథాలయ అధికారి ఎప్పటికప్పుడు అభ్యర్థులనుండి తెల్సుకుంటూ వారికి కొత్తరకం పుస్తకాలు తెప్పిస్తున్నారు. కాని శాఖపరంగా కాస్తా అలస్యంగా జరుగుతుందని తెలుస్తుంది. అదునీకరించిన ఈ గ్రంథాలయంలో పాఠకుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది. గతంలోగ్రంథాలయానికి కేవలం ఎక్కువ సంఖ్యలో పురుషులు మాత్రమే వచ్చి చదువుకుని వేల్లేవారు. కాని అదునీకరణ గ్రంథాలయంలో నూతన పుస్తకాలు అందుబాటులోఉంటాయని తెల్సుకున్న పలువురు మహిళలు నిత్యం గ్రంథాలయానికి వచ్చి చదువుకుంటున్నారు. వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది. ఇదిలా ఉండగా గ్రంథాలయంలో అన్ని వసతులు ఉన్నప్పటికి రోజుకు రోజు పాఠకుల సంఖ్య పెరగడంతో అదనంగా హండ్ కుర్చిలు, ఫ్యాడ్‌లు పాఠకులకు సమకుర్చాల్సిన అవసరం ఉంది. డిఎస్‌సి లో స్కూల్ అసిస్టెంట్‌కు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు సరైన పుస్తకాలు అందుబాటులో లేవని పలువురు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తెలిపారు. అలాగే 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు తెలుగు ఇంగ్లీష్ మాద్యమలలో పుస్తకాలను అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు. గ్రంథాలయం పనివేళలు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఉంటాయి. కాని ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ వెలువడిన తరుణంలో గ్రంథాలయ సమయం వేళలో చేశారు. ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకుగ్రంథాలయాన్ని నిరుద్యోగ అభ్యర్థుల కోసం తెరిచి ఉంచుతున్నారు.



**అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉన్నాయి: లైబ్రేరియన్ కిషన్**

అదునికరించిన చొప్పదండి గ్రంథాలయంలో నిరుద్యోగ అభ్యర్థుల కోసం అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచాం. కొందరి అభ్యర్థులకు అవసరమైన బుక్కులను వారు కోరితే ఉన్నతాధికారులను సంప్రదించి అ సంబందిత పుస్తకాలను తీసుకుని వస్తున్నాం. అన్ని రకాల సౌకర్యాలను గ్రంథాలయంలో ఏర్పాటు చేసినాము. ప్రశాంతమైన వాతవరణంలో ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు చదువుకుంటున్నారు.

**అధనంగా ఫర్నిచర్ కావాలి: మొలుమురి రమేష్**

గ్రంథాలయంలో నిత్యం వచ్చే నిరుద్యోగుల కోసం ఇంకా అదనంగా పర్నిచర్, ఫ్యాడ్‌లు అవసరం ఉంది. రోజు రోజుకు చదువుకునేందుకువచ్చే వారి సంఖ్య పెరుగుతుంది. హండ్ కుర్చిలు లేక కొందరు అభ్యర్థులు మాములు కుర్చిలో ఇబ్బంది పడుకుంటూ చదువుకుంటున్నారు హండ్ కుర్చిలు ఫ్యాడ్‌లు మరికొన్ని తెప్పించాలి.

**కొత్తపుస్తకాలు తెప్పించాలి న: కచ్చు రాజశేఖర్**

అదునీకరించిన గ్రంథాలయంలో మరికొన్ని అదనంగా కొత్త పుస్తకాలను తెప్పించాలి. మాకు కావాల్సిన పుస్తకాలను కావాలని లైబ్రెరియన్‌కు చెబితే తీసుకుని వస్తున్నారు కాని జిల్లా అధికారులు పంపించడంలో కాస్తా జాప్యం చేస్తున్నట్లు తెలుస్తుంది. సమయాన్ని ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు మాకోసం కల్పించడం అనందంగా ఉంది. మేము లక్ష్య సాదనలో విజయం సాదిస్తాము.

**గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి : బొద్దుల గంగయ్య**
**భూ విభాగం డిప్యూటి కలెక్టర్**

గ్రంథాలయాలు సరస్వతి నిలయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా భూ విభాగం డిప్యూటి కలెక్టర్ బొద్దుల గంగయ్య అన్నారు. చొప్పదండి పట్టనానికి చెందిన తాను చొప్పదండిలోని గ్రంథాలయంలోనే చదువుకుని ఈ స్థాయికి చేరుకున్నానని అన్నారు. నేను చదువుకున్న సమయంలోగ్రంథాలయంలో అరకొరవసతులు ఉండేవని ఇప్పుడు చదువుకునే నిరుద్యోగ అభ్యర్థులకు అదునీకరణ సకాల సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని ప్రతి నిరుద్యోగి అంకుటిత దీక్షతో సమయం వృదా చేసుకోకుండా విజయం సాధించాలని సూచించారు.

## భూ సర్వే ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలి





మొదటి పేజీ తురువాయి..

మంగళవారం జిల్లా కలెక్టర్ తన క్యాంప్ కార్యాలయంలో మంచిర్యాల-వరంగల్ జాతీయ రహదారి భూ సేకరణ సర్వే ప్రతిపాదనల రూపకల్పనపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వరంగల్-మంచిర్యాల మధ్య 4 వరుస గ్రీన్ కారిడార్ జాతీయ రహదారి కోసం పెద్దపల్లి జిల్లాలోని మంథని, రామగిరి, ముత్తారం మండలాల్లోఅ వసరమైన భూసేకరణ చేపట్టేందుకు సర్వే చేసి, ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు భవనాల శాఖ, అటవీ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, మిషన్ భగీరథ, ఇంట్రా, ఉద్యానవన శాఖ అధికారులు జాతీయ రహదారి నిర్మించడం వల్ల ఆయా శాఖల పరిధిలో కలిగే నష్టాలకు, వాటిపునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలు, అదేవిధంగా సేకరించాల్సిన భూమి, రైతులకు చెల్లించాల్సిన నష్టపరిహారం తదితర అంశాలపై సంపూర్ణ నివేదిక రూపొందించాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మంథని ఆర్డీఓ హనుమా నాయక్, జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్‌అండ్‌బి, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ రూరల్, ప్రభాత వార్త:** వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామంలో తాటి చెట్టుపై నుండి పడి మరణించిన నాగుల నర్సయ్య గౌడ్ కుటుంబాన్ని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగుల నర్సయ్య కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మల్లారం గ్రామ గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గంభీరావుపేట మండలం పెద్దమ్మ చెక్‌పోస్టు వద్ద మంగళవారం రాత్రి వాహనాలను తనిఖీ చేశారు. ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల విస్తృత తనిఖీ నిర్వహించారు. కామారెడ్డి-సిరిసిల్ల పరిహద్దు కావడంతో దారిన వెళ్లే వాహనాలను తనిఖీలు చేపట్టారు. తనిఖీలలో స్థానిక ఎస్సై రామ్మోహన్‌లతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దారి ఇలా..నడిచేది ఎలా
## లింగన్నపేట ఆస్పత్రికి వెళ్లే రహదారి దుస్థితి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** అధికారులు, ప్రాంత నాయకులు నిర్లక్ష్యం నిత్యం ఆస్పత్రికి వెళ్లే రోగులకు అవస్థలు తప్పడంలేదు. దారి ఇలా ఉంటే నడిచేది ఎలాని గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రభుత్వ ఆరోగ్యకేంద్ర ఆస్పత్రికి వెళ్లే ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మానేరు వాగు కాల్వ ద్వారా ఆస్పత్రికి వెళ్లే రహదారిలో నీరు ప్రవహిస్తుండడం ఆస్పత్రికి వెళ్లేందుకు రోగులు, సిబ్బంది నానా అవస్థలు పడుతున్నారు. నీరు వెళ్లే రహదారి వెంట పైప్‌లైన్ వేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నెలలు గడుస్తున్న ఆస్పత్రికి వెళ్లే రహదారికి మరమ్మత్తులు చేయాలని ప్రాంత ప్రజలు పలుమార్లు విజ్ఞప్తులు చేసిన అధికారులు, నాయకులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. నిత్యం కళ్ల ఎదుట కనిపించే ఆస్పత్రికి వెళ్లే రహదారి నడువలేని పరిస్థితి నెలకొన్న నాయకులు, అధికారులకు కనిపించకపోవడం పట్ల ప్రాంత ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. కాల్వ మరమ్మత్తులకై తీసిన గోతిలో పట్టుతప్పి వృద్ధులు పడే అవకాశాలున్నాయి. ప్రమాదం జరుగకముందే ఆస్పత్రికి వెళ్లే దారిని బాగుచేయాలని ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# నిర్లక్ష్యం వహించిన అంగన్‌వాడీ టీచర్‌కు, ఆయాకు మెమో జారీ

## వార్త కథనానికి స్పందన



**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి మండలంలోని సీతారాంపూర్ అంగన్‌వాడీలో ఉడకని అన్నం, పిల్లలకు విరేచనాలు అనే శీర్షికన వార్త దినపత్రికలో మంగళవారం రోజున వచ్చిన కథనానికి స్పందించిన సీడీపీఓ, ఐసీడీఎస్ అధికారులు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం -1ను బుధవారం రోజున సందర్శించి విచారణ జరిపారు. విచారణలో భాగంగా పిల్లల తల్లుల అభ్యర్థన మేరకు విచారణ చేయగా విరేచనాలు అయిన సందర్భాన్ని, తల్లులతో అగౌరవంగా సమాధానం చెప్పిన తీరు, టీచర్ ఆయాను కొట్టిన సంఘటనకు సంబంధించిన అన్ని వివరాలు ఆరా తీసి అంగన్‌వాడీ టీచర్ వరలక్ష్మి, ఆయా నిర్మలకు శాఖాపర మెమోలు జారీ చేసినట్లు, మెమోలకు వెంటనే సంజాయిషీ ఇవ్వాలని ఐసీడీఎస్ అధికారులు కోరారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని చక్కగా నిబంధనల మేరకు నడపాలని, పిల్లల తల్లులతో మర్యాదగా మెలగాలని భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా జాగ్రత్తలు వహించాలని అధికారులు కోరారు. ఈ విచారణ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ సీడీపీఓ సబితాకుమారి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాజ్యశ్రీ, ఇందిర, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఎండపల్లి గ్రామంలో రేణుక ఎల్లమ్మ బోనాలు



**ఎండపల్లి,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో ఘనంగా రేణుక ఎల్లమ్మ ఉత్సవ కార్యక్రమాల్లో నీటి అభిషేకం (చల్ల వారసుడు) పుట్ట మన్ను తడపడం,ఘటం పూ జలు, లంద పూజ,చివరగా బోనాల ఊరేగింపుతో పంబాల ఆట పాటల చప్పుళ్లతో రేణుక ఎల్లమ్మ గుడిలో ఘనంగా పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు తోడేటి రాజయ్య,ఉపాధ్యాక్షులు బొంగాని సత్తయ్య,సభ్యులు బొంగాని శ్రీనివాస్,బొంగాని అనిల్,తోడేటి గంగయ్య,భూసారపు గోపాల్,పొట్టాల నారాయణ,గౌడ కులస్తులు,మహిళలు పాల్గొన్నారు.

## భర్తపై మాజీ భార్య యాసిడ్‌తో దాడి

**ఇబ్రహీంపట్నం,మార్చి19,ప్రభాతవార్త:-**

తన భర్తపై మాజీ భార్య యాసిడ్‌తో దాడి చేసిన సంఘటన ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి గ్రామంలో చోటు చేసుకుంది.పోలీసులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి.ఎర్దండి గ్రామానికి చెందిన నీరటి మహేష్‌తో మెట్‌పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామానికి చెందిన మాస రక్షణతో 8 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఒక పాప తరచుగా మనస్పర్ధలు రావడంతో ఇరువురు అంగీకారంతో కోర్టు నుంచి గత సంవత్సరం విడాకులు తీసుకున్నారు.దీంతో ఇరువురు విడివిడిగా జీవిస్తున్నారు.ఈ క్రమంలో మహేష్ ఈనెల 20న మరో పెళ్లి చేసుకోవడానికి సిద్ధమయ్యాడు.మాస లక్షణ తన మాజీ భర్త మహేష్‌కు హాని చేయాలని పథకం ప్రకారం మంగళవారం మహేష్ ఇంటికి వెళ్లి మహేష్ పిలిచి ఇంట్లో నుంచి బయటకు రాగానే లక్షణ తన వెంట తెచ్చుకున్న యాసిడ్ బాటిల్‌తో మహేష్‌పై దాడి చేయగా వీపుపై,ఎడమకన్ను పై భాగంలో గాయాలయ్యాయి.మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై అనిల్ తెలిపారు.

## రుద్రంగి చెక్ పోస్టును తనిఖీ చేస్తున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**రుద్రంగి, మార్చి 19, ప్రభాతవార్త:-**

రుద్రంగి మండల కేంద్రంలో సరిహద్దు చెక్‌పోస్టు వద్ద అప్రమత్తంగా ఉంటూ క్షుణంగా తనిఖీ చేయాలని డీఎస్పీ నాగేంద్రచారి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున మంగళవారం డీఎస్పీ నాగేంద్రచారి రుద్రంగి చెక్ పోస్టు వద్ద వాహన తనిఖీ, రిజిస్టర్ పరిశీలించడంతో పాటు పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనిఖీ సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు వాహనాలు తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అశోక్, చెక్‌పోస్టు సిబ్బందితో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోషక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**-అంగన్వాడీ సూపర్‌వైజర్ మమత**

**రుద్రంగి, మార్చి 19, ప్రభాతవార్త:-**

రుద్రంగి మండలంలో దేగవత్ తండా మరియు గుట్ట తండా అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు, బాలింతలకు, పిల్లల తల్లులకు పోషకాహారం పైన అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా మనిషి జీవితంలో మొదటి 1000 రోజులు అనగా గర్భవతి మొదలైనప్పటి నుండి బిడ్డ పుట్టి రెండు సంవత్సరాల వరకు ఈ సమయంలో మనిషజ యొక్క మెదడు 85 శాతం అభివృద్ధి చెందుతుంది. కాబట్టి ఈ సమయంలో గర్భవతి మంచి పోషకాహారం తీసుకున్నట్లయితే బరువు తక్కువ పిల్లలు పుట్టకుండా చేయవచ్చు. అదేవిధంగా గర్భవతుల్లో బాలింతల్లో పిల్లలు తగ్గించవచ్చు. పిల్లలు పోషకాహారం లోపాన్ని తగ్గించవచ్చు అని తెలియజేయడం జరిగింది హ్యాండ్ వాష్‌ప అవగాహన కల్పించడం జరిగింది. తల్లులకు పిల్లల ఆహార పద్ధతులపై అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా సూపర్‌వైజర్ మమత, అంగన్వాడీ టీచర్లు నీ, మంజుల, దేగావత్ తండా ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సతీష్ గారు. గైదిగుట్ట తండతా ప్రధానపాధ్యాయులు మాధవి గారు, గైది గుట్టతండా పంచాయతీ సెక్రెటరీ సతీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహార ఆహారంపై అవగాహన



**ఇబ్రహీంపట్నం, మార్చి 19, ప్రభాతవార్త:-**

మండలంలోని డబ్బా గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ ప్రతిభ రక్తహీనత కోసం మిల్లెట్లు పోషకాహార పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తహీనత కోసం మిల్లెట్లను పోషకాహారం గిరిజన సాంప్రదాయ ఆహార పద్ధతులు చిరుధాన్యాలు కొర్రలు, సాములు, అరికలు, ఊదలు, అండుకొర్రలు రోజూ తినే ఆహారంలో తీసుకోవాలని సూచించారు. పౌష్టికాహారం, చిరుధాన్యాలు, సమతుల్య ఆహారం, ఆహార వైవిధ్యం, పరిశుభ్రత, ఐరన్ యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కాముని రాజ్, అంగన్ వాడి ఉపాధ్యాయులు సంజీవ రాణి, సుందరగిరి గంగామణి మరియు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్షోత్సవాలు



**మెటుపల్లి అర్బన్, మార్చి 19, ప్రభాతవార్త:-**

పోషణ పక్షోత్స వాల్లో భాగంగా మెటుపల్లి మండలంలో కొనరావుపేట చౌలమద్ది, ఆత్మకూర్ గ్రామాల్లో పోషణ పక్షం కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్ వైజర్ హైమది భేగం ఆద్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కిశోర బాలికలకు రక్తహీనత గురించి, తల్లుకు పోషకాహారం గురించి అవగాహన కల్పించారు. చిరుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు పోషక విలువలు కలిగిన ఆహారం ఆవశ్యకత గూర్చి వివరించడం జరిగింది. అలాగే తల్లులు, కిషోర బాలికలతో పోషణ్ అభియాన్ ప్రతిజ్ఞ, అన్నప్రాసన, అక్షరాభ్యాసము కార్యమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు రమ, సుజాత, స్వప్న, గంగలక్ష్మి, పద్మ, దీప మరియు తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దు చెక్ పోస్ట్ ప్రారంభం



**ఇబ్రహీంపట్నం, మార్చి 19, ప్రభాతవార్త:-**

జిల్లా సరిహద్దుగల గండి హనుమాన్ గుడి వద్ద అంతర్ జిల్లా చెక్ పోస్టును మంగళవారం ప్రారంభించినట్లు ఎస్సై అనిల్ తెలిపారు. లోక్‌సభ ఎన్నికల దృశ్య ఎలక్షన్ కోడ్ రావడంతో చెక్ పోస్టును ప్రారంభించినట్లు ఆయన వివరించారు. కాగా ఎస్సై అనిల్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీని చేశారు.

## రేణుక ఎల్లమ్మ కల్యాణ వేడుకల్లో ప్రభుత్వ విప్



**కోనరావుపేట,ప్రభాతవార్త:**

కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామంలో రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కల్యాణ మండపంలో ఎల్లమ్మ,జమదగ్ని కల్యాణాన్ని ఆలయ అర్చకులు నిర్వహించిన తంతూను వీక్షించి, అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు.గౌడ కులస్తులు ఆది శ్రీనివాస్‌కు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషా, నందయ్యగౌడ్, పుంగమ గౌడ్, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నిందితుడికి రెండు రోజుల జైలు

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఓ యువకునికి రెండు రోజుల జైలు శిక్ష ఖరారైంది వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన అంజయ్(23) ద్విచక్ర వాహనంపై వెళుతుండగా గొల్లపల్లి రోడ్‌లో ద్విచక్ర వాహనంపై వెళుతుండగా గొల్లపల్లి రోడ్‌లో జగిత్యాల ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పరిమితికి మించి మందు సేవించి ఉన్నట్లు రూఢీ అయింది.సదరు వ్యక్తి సంబంధిత పోలీస్ అధికారిపై అనుచితంగా ప్రవర్తించడంతో నిందితున్ని కోర్టులో ప్రవేశపెట్టగా గౌరవ స్పెషల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ సెకండ్ క్లాస్ జి.కరుణాకర్ నిందితుడు ఎం.అజయ్‌కు రెండు రోజుల పోలీస్ కస్టడీకి ఆదేశాలు జారీ చేశారు.

## ఎమ్మెల్యేను కలిసిన నాయి బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ



సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలవగా నూతన కార్యవర్గాన్ని అభినందించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్‌కుమార్.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పెండెం మహేందర్,కార్యదర్శి శ్రీనివాస్,నాయి బ్రాహ్మణ సంఘం జాతీయ ఉపాధ్యాక్షులు మాణాల కిషన్,సీనియర్ నాయకులు రాచర్ల విజయ్,బాలరాజు, నారాయణ, గంగారాం,శంకర్,కుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో అక్రమంగా ఇసుక తరలిస్తే రూ. 1లక్ష జరిమానా..!

**తహశీల్దార్ ఎదుట ఇసుక ట్రాక్టర్ యాజమానుల బైండోవర్**

**అక్రమ ఇసుక రవాణా కట్టడిలో పోలీసుల పనితీరు బేష్**

కోరుట్ల, ప్రభాతవార్త

కోరుట్ల పట్టణంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వారిపై ఇటు పోలీసులు, అటు రెవెన్యూ, మరోవైపు విజిలెన్స్ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అక్రమ ఇసుక రవాణాదారులది ఆడింటే ఆట పాడింది పాట అన్న చందంగా ఉదయం, మధ్యాహ్నం, రాత్రి తేడా లేకుండా అక్రమ ఇసుకు రవాణా చేసి లక్షల్లో సొమ్ము చేసుకున్నారు. కానీ కాం గ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇసుక రవాణాను అరికట్టాలని, ఇసుక రవాణా చేసే వారు ఎంతటి వారైనా కేసులు నమోదు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. వారి ఆదేశానుసారం ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిని పోలీసులు పట్టుకోవడమే కాకుండా ఇసుక డంప్‌లపై దాడులు చేపట్టి పెద్ద ఎత్తున ఇసుకను స్వాధీనం చేసుకుని రెవెన్యూ అధికారులకు అప్పగించారు. అక్రమ ఇసుక రవాణా చేస్తున్న సుమారు 40మందిపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధించారు. కోరుట్లలో పూర్తి స్థాయిలో అక్రమ ఇసుక రవాణా ఆపేందుకు పోలీసులు, రెవెన్యూ అధికారులు ముందుడుగు వేశారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నా సుమారు 10మంది ఇసుక ట్రాక్టర్ నిర్వాహకులతో వారం రోజుల క్రితం సమావేశం



నిర్వహించారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ పట్టుబడితే రూ. 1లక్ష జరిమానాతో పాటూ కేసులు నమోదు చేసి 6నెలలు జైలు శిక్ష విధిస్తామని హెచ్చరించి యాజమానులను తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఇసుక అక్రమ రవాణా అడ్డుకునేందుకు పోలీసులు తీసుకుంటున్న చర్యలు బేష్‌గా ఉన్నాయని పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో కొందరు ఇసుక రవాణా చేస్తున్నారని వారిని సైతం కట్టడి చేస్తే కోరుట్లలో ఇసుక అక్రమ రవాణాకు పులిస్టాప్ పడే అవకాశం ఉంటుందని పలువురు కోరుతున్నారు.

**ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవు : తహశీల్దార్ కిషన్**

ఇసుక రవాణా చేస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవని తహశీల్దార్ కిషన్ అన్నారు. కోరుట్లలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు పోలీసుల సమన్వయంతో ముందుకు వెళ్తూ చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఇసుకకై వినియోగదారులు ఎలాంటి ఆందోళనలకు గురికావాల్సి అవసరం లేదని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన "ఇసుక వాహనం యాప్" ద్వారా ఇసుకను నమోదు చేసుకుంటే వెంటనే ఇసుకను బుక్ చేసుకున్న వారి ప్రాంతాలను నాణ్యమైన ఇసుకను పంపిణీ చేస్తామన్నారు.

**అక్రమంగా ఇసుక తరలిస్తే జైలుకే : ఎస్సై కిరణ్‌కుమార్**

పట్టణంలోని వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తే జరిమానాలు విధించి కేసు నమోదు చేసి జైలుకు పంపుతామని కోరుట్ల ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. అ క్రమంగా ఇసుక తరలిస్తున్న 10మందిని తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేశామన్నారు. అక్రమంగా ఇసుక రవాణాను ఆపేయాలని పట్టుబడితే రూ. లక్ష జరిమానాతో పాటూ 6నెలల జైలు శిక్ష విధిస్తామన్నారు. అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై మైన్స్ అండ్ మినిరల్స్, ట్రేష్ట్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికీ రెండు నెలల్లో 40మందిపై కేసులు నమోదయ్యాయన్నారు.

## తెలంగాణ భూభాగాన్ని ఆంధ్రకు దారాదత్తం చేసిన మోడీ సర్కార్



కోరుట్ల, ప్రభాతవార్త

కేంద్రంలో నరేంద్రమోదీ అధికారంలోకి రాగానే తెలంగాణ రాష్ట్రంలోని ఏడు మండల కేంద్రాలను ఆంధ్రాకు దారాదత్తం చేశారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశారని, కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్రమోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం మన రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో ఉన్న ఏడు మండలాలను గుట్టుచప్పుడు కాకుండా ఆంధ్ర ప్రాంతంలో కలిపారన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక స్థానాలను సాధిస్తుందని, నిజామాబాద్ లోక్‌సభ పరిధిలో, కోరుట అసెంబ్లీ సెగ్మెంట్‌లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ వస్తుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండలాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, కొంతం రాజం, కాంగ్రెస్ పాల్గొన్నారు.

## అధికారం పోయాక వినోద్‌కుమార్‌వి శుద్ధపూస మాటలా..?

**బీఆర్ఎస్ కథ ముగిసిపోయింది : ఎమ్మెల్యే ఆది శ్రీను**



కథలాపూర్, ప్రభాతవార్త

బీఆర్ఎస్ అధికారం పోయాక వినోద్‌కుమార్‌వి శుద్ధ పూస మాటలు మాట్లాడుతున్నారని, బీఆర్ఎస్ పార్టీ ఫిరాయింపులకు ప్రోత్సహించినపుడు వినోద్‌రావు కనిపించలేదాయని, కరీంనగర్‌లో దొరికిన డబ్బు తనది కాదని ప్రమాణానికి సిద్ధమని ప్రభుత్వ విప్, వేమలవాడ ఎమెమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పదేళ్ల పాటూ కేసీఆర్ విచ్చలవిడిగా ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టినపుడు వినోద్‌రావుకు కనిపించలేదయని ప్రశ్నించారు. రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న కల్వకుంట్ల కుటుంబాన్ని ఎందుకు నిలదీయలేదని, కాంగ్రెస్ పార్టీకి నీతులు చెబుతున్న వినోద్‌రావు కేసీఆర్‌కు ఎందుకు నీతులు చెప్పలేదన్నారు. బీఆర్ఎస్ కథ ముగిసిందని వారికి అర్థమైందని, ఎంపీ ఎన్నికల తరవ్వాత మీ పార్టీ కనిపించదని, ప్రజాబలంతో గెలవలేమని వినోద్‌రావు డబ్బు సంచులు దింపారని, డబ్బులు పట్టుబడడంతో నాకేం సంబంధం లేదని బుకాయిస్తున్నారని విమర్శించారు. వినోద్‌రావు ఎన్ని ప్రయత్నాలు చేసిన కరీంనగర్ ఎంపీ స్థానంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


## గౌడ సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక

రాయికల్, ప్రభాతవార్త

రాయికల్ మండల గౌడ సంఘం ఆధ్వర్యంఅలో నూతన మండల గౌడ సంఘ కార్యవర్గాన్ని జిల్లా గౌడ సంఘ అధ్యక్షుడు, మాజీ గ్రంథాలయ చైర్మెన్ డాక్టర్ చంద్రశేఖర్‌గౌడ్ ప్రకటించారు. మండలాధ్యక్షునిగా ఉత్కం సాయగౌడ్, ప్రధాన కార్యదర్శిగా జోగిన్‌పల్లి తిరుపతిగౌడ్, ఉపాధ్యక్షులుగా కొత్తకొండ లింగాగౌడ్, నాగుల మల్లయ్యగౌడ్, కోశాధికారిగా బోంగోని భూమాగౌడ్, ముఖ్య సలహాదారునిగా కైరి మూతగౌడ్, అనుపురం శ్రీనివాస్‌గౌడ్, బత్తిని రాజేవం, పాలకుర్తి రవి, డిందిగుల రామస్వామి, బత్తిని వెంకటేష్, కార్యవర్గ సభ్యులుగా జోగిన్‌పల్లి సురేందర్, గుర్రాల రాజేశం , గడ్డం రాజేశం, పాలకుర్తి వెంకటేశం, రాజుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రవిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్‌లు ఎన్నికయ్యారు.



# కోరుట్ల వార్త



**రాయకల్, మేడిపల్లి, కథలాపూర్**

## లిటిల్ జీనియస్ హైస్కూల్‌లో మాక్ ఎలక్షన్స్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని లిటిల్ జీనియస్ హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కొరకు మాక్ ఎలక్షన్స్, మాక్ పార్లమెంట్‌ను మంగళవారం నిర్వహించారు. హైస్కూల్ పిల్లలు మాక్ ఎలక్షన్స్ పాఠశాలలో నిర్వహించి, ప్రజలు ఏ విధంగా ఓటు వేసి ప్రతినిధులను ఎన్నుకుంటారో తెలుసుకునే విధంగా కార్యక్రమం చేపట్టారు. 5వ తరగతి విద్యార్థులచే మాక్ పార్లమెంట్ నిర్వహించి, పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు ఏ విధంగా ప్రశ్నలు లెవనెత్తుతారు, అధికార పక్షం ఏ విధంగా సమాధానం ఇస్తుంది, పార్లమెంట్‌లో చర్చించిన అంశం ఏ విధంగా బిల్ పాసు అవుతందనే అంశంపై విద్యార్థులు చక్కగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, ప్రైమరీ ప్రిన్సిపాల్ వినోద, డైరెక్టర్లు కొత్త రాజు, కటుకం శంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అజూల్లా, మాగుడుగడ్డి తయారీపై రైతులకు శిక్షణ



కోరుట్ల, ప్రభాతవార్త

పివి.నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం కోరుట్లలోని పశువైద్య కళాశాల పశుగణన క్షేత్ర సముదాయం ఆధ్వర్యంలో మంగళవారం లాభసాటి పశుపోషణలో అజూల్లా, మాగుడుగడ్డి తయారీ, యాజమాన్యం అంశంపై మేడిపల్లి మండల రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ తక్కల్లపల్లి మాధవరావు అజూల్లా పెంపకంపై ప్రాముఖ్యత, కరపత్రాన్ని ఆవిష్కరించి, శిక్షకులకు అందజేశారు. పశుగణన క్షేత్ర సముదాయం విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ అజూల్లా పెంపకంలో పాటించాల్సిన పద్దతుల గురించి వివరించారు. అజూల్లా, మాగుడుగడ్డి తయారీ, యాజమాన్య పద్దతులు, పోషక విలువలు, పోషణ విధానం, పశువులకు సంక్రమించే వ్యాధులు, నివారణ చర్యలపై డాక్టర్లు నాగరాజు, సౌమ్య, రమ్య, పరుశురాం, శిరీషలు తెలిపారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

కోరుట్ల అర్భన్, ప్రభాతవార్త



పట్టణంలోని అల్లమయ్యగుట్ట ప్రాంతానికి చెందిన అల్లేశ్వరం శంకర్ (45)అనే వ్యక్తి అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం శంకర్ గతంలో అప్పులు చేయగా, అప్పులకు తోడు ఇటీవల తన కుమార్తెకు పెళ్లి చేయగా మరింత అప్పు చేశాడు. ఈ క్రమంలో అప్పులు కట్టాలని పలువురు బాధిస్తుండడంతో అప్పుల బాధతో ఇంట్లో అందరూ నిద్రిస్తున్న సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని భార్య విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు వివరించారు. మృతునికి భార్యతో పాటూ కొడుకు, కుమార్తె ఉంది.

# పాత కక్షలు నేపథ్యంలో హత్య

## ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మత్తునూర్ గ్రామానికి చెందిన బైరం దామోదర్,సింగం రాజయ్య ఇద్దరు స్నేహితులు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు.అదే గ్రామానికి చెందిన శ్రీపతి ప్రభాకర్‌కుసింగం రాజయ్యకు పొలం వద్ద గల నీళ్ల గురించి గొడవ కావడం జరిగింది.ఆ యొక్క గొడవలను మనసులో పెట్టుకొన్న శ్రీపతి ప్రభాకర్,నేరెళ్ల రాజయ్య అనే వ్యక్తి సహాయంతో సింగం రాజయ్యను చంపాలని ఉద్దేశంతో తేది 24-12-2009 రోజున సింగం రాజయ్య పొలం దగ్గర మాటు వేసి ఉన్నారు.సింగం రాజయ్య తన పొలం నుండి ఇంటికి వస్తుండగా అక్కడే ఉన్న శ్రీపతి ప్రభాకర్,నేరెళ్ల రాజయ్య అప్పటికే తెచ్చుకున్న కత్తులతో సింగం రాజయ్యను చంపుదామని వెంబడించగా సింగం రాజయ్య భయపడి గ్రామానికి పరిగెత్తుకుంటూ పారిపోయాడు.అప్పుడే అటువైపు నుండి తన పొలం పనులు ముగించుకొని వెళ్తున్న బైరం దామోదర్‌ను చూసిన శ్రీపతి ప్రభాకర్,నేరెళ్ల రాజయ్యలు సింగం రాజయ్య యొక్క స్నేహితుడైన బైరం దామోదర్‌ను తమ వెంట తెచ్చుకున్న కత్తులతో మెడ,పొట్ట భాగంలో పొడవుగా బైరం దామోదర్ అక్కడికక్కడే మరణించడం జరిగింది.మృతుని తమ్ముడు అయిన లచ్చయ్య ఫిర్యాదు మేరకు వెల్గటూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగింది.కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నిందితులు అయిన శ్రీపతి ప్రభాకర్,నేరెళ్ల రాజయ్యలను కోర్టులో :హజరు పరచడం జరిగింది.కేస్‌ను విచారించిన న్యాయమూర్తి శ్రీసుగాలి నారాయణ అడిషనల్ సెషన్ జడ్జి నిందితులను జీవిత ఖైదు పాటు ఒక్కొక్కరికి 5000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.ఈ కేసులో నిందితులైన శ్రీపతి ప్రభాకర్,నేరెళ్ల రాజయ్యలు కోర్టుకు హాజరు కాకుండా 8 సంవత్సరాలు తప్పించుకొని తిరగడం జరిగింది.వీరి ఆచూకీ కనిపెట్టిన జిల్లా పోలీసులు వారిని పట్టుకొని కోర్టులో హాజరు పరిచి నిందితులకు శిక్ష పడే విధంగా చేయడం జరిగింది. ఈ కేస్‌లో అడిషనల్ పిపిగా మల్లేశం,ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ గా దామెర నర్సయ్య,సిఎమ్ఎస్ ఎస్సై జి.రాజునాయక్,కానిస్టేబుల్ కిరణ్‌కుమార్, శ్రీధర్‌లు నిందితులకి శిక్ష పడడంలో గౌరవ కోర్టుకు సాక్ష్యాధారాలు అందించడంలో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది.పై కేస్‌లో నిందితులకు శిక్షపడడం పడటంలో కృషి చేసిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు.



# జగిత్యాల వార్త

జగిత్యాల, సారంగపూర్, భీర్పూర్, మల్యాల, కోడిమ్యాల,భీమారం

## కాంగ్రెస్‌పార్టీలో పలువురు చేరికలు



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నివాసంలో మంగళవారం సారంగాపూర్ మండల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.సారంగాపూర్ మండల రేచపల్లి మ్యాదారం తండా బిఆర్ఎస్ నాయకులు 30 మంది,రంగంపేట గ్రామసర్పంచ్ బెక్కం జమునతో పాటు 20 మంది యువకులు.రంగపేట వడ్డెర కాలనీ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వల్లెపు చిన్నరెడ్డి,బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు దండుగుల రమేష్,10 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు రాంచంద్రారెడ్డి,మాజీ జెడ్పిటిసి ఋఖ్య నరశ,రంగపేట ఎంపిటిసి విమల సుధాకర్,ఉపసర్పంచ్ రామడుగు రవి,మానాల రమణ,రేచపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రసాద్ సీనియర్ నాయకులు తిరుపతి జిల్లా యూత్‌ప్రధాన కార్యదర్శి దండుగుల లవన్,వల్లెపు నరేష్,బొదాసు నరేష్ తదితరులు పాల్గొన్నారు.


## ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని దర్శించుకున్న ప్రభుత్వ విప్

ధర్మపురి,ప్రభాతవార్త : ధర్మపురి మండలం,రాజారాం గ్రామంలో గల ఎల్లమ్మ తల్లి దేవాలయంలో మంగళవారం నిర్వహించిన విగ్రహ పున: ప్రతిష్ఠ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పాల్గొని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి దేవాలయం దర్శించుకోవడం సంతోషంగా ఉందని,ఎన్నికలకు ముందు ఎమ్మెల్యేగా గెలవాలని ముడుపు కట్టడం జరిగిందని,అమ్మవారి దయతో పాటు ప్రజలు ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలుపొందినట్లు పేర్కొన్నారు.ధర్మపురి నియోజకర్గ ప్రజలపై అమ్మవారి దీవెనలు ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలు అమలు అయ్యే విషయంలో ఎలాంటి ఆటంకాలు జరగకుండదని అమ్మవారిని మొక్కుకున్నట్లు పేర్కొన్నారు.అనంతరం ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకొని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్,జక్కు రవీంధర్,చిలుముల లక్ష్మణ్,రంగు అశోక్,సుముక్,తదితరులు పాల్గొన్నారు.



## బడుగు బలహీన వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : బడుగు బలహీన వర్గాల అభివృద్ధే కాంగ్రెస్‌పార్టీ ధ్యేయమని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల పట్టణం లోని బిఎల్ఎన్ గార్డెన్ మంగళవారం రూరల్ మండల ఎంపిపి మంగళారపు మహేష్,గోపాల్ రావుపేట,తిప్పన్నపేట గ్రామ సర్పంచ్ రౌత్ రాజలింగ్ రౌత్ గంగాధర్,హస్నాబాద్ మల్లారెడ్డి,300 మంది బిఆర్ఎస్ నాయకులు జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పాల్గొని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, దేవేందర్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జున్ను రాజేందర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య,అర్బన్ మండల అధ్యక్షులు శ్రీరాముల గంగాధర్,మాజీ ఎంపిపి రమేష్,మాజీ సర్పంచులు ఎంపిటిసిలు వివిధ హోదాలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ వృద్ధాశ్రమంలో అన్నదానం

టిబిసి జెఎసి నేత సురేందర్ దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు



జగిత్యాల టౌన్,ప్రభాతవార్త : జగిత్యాల పట్టణంలోని శివ గాయత్రి అనాథ వృద్ధాశ్రమంలో టిబిసి జెఎసి జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షుడు జర్నలిస్టు ఇట్టే సురేందర్-లత దంపతుల వివాహ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అనాథ వృద్ధులకు,పిల్లలకు అన్నదానం,వస్త్ర దానాలు చేశారు.ఈ కార్యక్రమంలో టిబిసి జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్,కళాశ్రీ అధినేత గుండేటి రాజు,డాక్టర్ హరి విక్రమ్,ఆశ్రమ నిర్వాహకుడు సూరజ్ శివశంకర్,పూజారి రుద్రంగి గోపాలకృష్ణ,జర్నలిస్టులు బండ స్వామి,సంపూర్ణ చారి,అలిశెట్టి మదన్,బిసి జెఎసి జిల్లా,డివిజన్,నియోజకవర్గ ప్రతినిధులు పాల్గొన్నారు.

## యంఎస్‌సిసిల యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిని అభినందనలు తెలిపిన సిబ్బంది



జగిత్యాల టౌన్,ప్రభాతవార్త : రాష్ట్ర సెర్ప్ యంఎస్‌సిసిల యూనియన్ ఉపాధ్యక్షురాలుగా నియమితులైన జగిత్యాల రూరల్ మండల యంఎస్‌సిసి బాలె మరియని పూలబొకె శాలువాతో మండల సెర్ప్ సిబ్బంది మండల సెర్ప్ కార్యాలయంలో అభినందనలు తెలపడం జరిగింది.ఎపియం వి.గంగాధర్, సిసిలు రవీందర్,గంగారాం,విద్యాసాగర్,శ్రీనివాస్,సమాఖ్య అధ్యక్షులు సత్తవ్వ,గంగ భవాని,సిబ్బంది పద్మ,జల, రాజ్యలక్ష్మి, సురేందర్,అశోక్ తదితరులు అభినందనలు తెలిపారు.

## రక్తహీనత చిరు ధాన్యాలపై అవగాహన



గొల్లపల్లి,ప్రభాతవార్త : గర్భిణీ స్త్రీలు,పిల్లలకు రక్తహీనత వల్ల వచ్చే అనారోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించారు.గోవిందపల్లి అంగన్వాడీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన పోషణ పక్షంలో భాగంగా అంగన్వాడీ సూపర్వైజర్ మమత రక్తహీనత వల్ల ఏర్పడే అనారోగ్య సమస్యలు వాటి నివారణ గురించి తల్లులకు,పిల్లలకు అవగాహన కల్పించారు.అనంతరం ఆరు నెలల గర్భిణీ స్త్రీకి శ్రీమంతం చేసి పిల్లలకు అన్నప్రసన్న చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంజీవ్‌కుమార్,కారోబార్ సైండ్ల దామోదర్,అంగన్వాడీ టీచర్లు సరోజన,పద్మ,ఆశా కార్యకర్త విజయలక్ష్మి,తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.

## వైశ్యులు కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటారు



ఎండపల్లి,ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల రాజారాంపల్లి గ్రామంలో, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం వైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్రప్రభుత్వం ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాజారాంపల్లి గ్రామంలో వైశ్య సోదరులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసినారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సముద్రాల రమేష్,గంప సంతోష్,యంసాని రమేష్,గుంత సంతోష్,చిట్టిమల్ల రమేష్,కాసం చంద్రశేఖర్,మల్యాల శ్రీనివాస్,బచ్చు సాగర్,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వడగళ్ళ వానతో అపార నష్టం..

**- ఎకరాకు యాభై వేల నష్ట పరిహారం అందివ్వాలి**
**- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్**







**తంగళ్ళపల్లి, మార్చి 19, ప్రభాతవార్త:-**
సోమవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన అకాల వడగళ్ళ వానకు తంగళ్ళపల్లి మండలంలోని ఒబులాపూర్, అంకిరెడ్డి పల్లె, రాళ్ళపేట, వేణుగోపాల్పూర్, గండి లచ్చపేట, మండపల్లి గ్రామల్లో వరి, మామిడి మంటలు పూర్తిగా నేలపాలై రైతాంగానికి తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ఆరుగాలం కష్టించి పండించిన పంటలు చేతికొచ్చే సమయానికి వడగండ్ల వానతో తీవ్ర నష్టం జరిగిందని రైతులు కన్నీటి పర్యంతమవుతు న్నారు. వడగండ్ల రాళ్ళవానకు వరీ, మామిడి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. పంట నష్టపోయిన పొలాలను అధికారులు సందర్శించి ప్రభుత్వానికి వివరాలను అందజేయాలని రైతులు కోరారు.

**వంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం:** కాంగ్రెస్ మండల అద్యక్షుడు ప్రవీణ్ అకాల వర్షాలతో పంట నష్టపోయిన ప్రతిఒక్క రైతును ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని కాంగ్రెస్ మండల అద్యక్షుడు జలగం ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు తంగళ్ళపల్లి మండలంలోని ఒబులాపూర్, రాళ్ళపేట, కట్కూర్, వేణుగోపాల్పూర్, గండి లచ్చపేట అంకిరెడ్డి పల్లె గ్రామాల్లో మండల కాంగ్రెస్ నాయకుఉల పర్యటించి అకాల వర్షానికి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ పంట నష్టపోయింన ప్రతి రైతును అండగా ఉండి ఆదుకుంటామని పేర్కొన్నారు. దెబ్బతిన్న పంటలను సంబంధిత అధికారులు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని తెలిపారు. ఏ ఒక్క రైతు కూడా ఆదెర్యపడొద్దని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పుర్మానీ లింగారెడ్డి, పొన్నాల పర్శరాములు, మునిగల రాజు, శ్రీకాంత్ గౌడ్, కొత్త రవి, అలువాల లక్ష్మణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వ రూ. 50 వేలు నష్టపరిహారం అంది ఇవ్వాలని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు తంగళ్ళపల్లి మండలంలోని పలు గ్రామాల్లో అకాల వర్షాలతో పంట నష్టపోయిన పొలాలను సందర్శించి రైతులకు ధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట పొలాల్లో నీరు, రైతుల కంట కన్నీళ్ళు ఉంటే కనీసం ఈ ప్రభుత్వం భరోసా కూడా ఇవ్వలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, జడ్పీ చైర్పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవ రెడ్డి, జిల్లా అద్యక్షులు తోట ఆగయ్య మండల అద్యక్షుడు గజభీంకార్ రాజన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

**నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన బిజేపి నేతలు...**

అకాల వర్షానికి నష్టపోయిన పంట పొలాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి 30 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందివ్వాలని బిజేపి మండల అద్యక్షుడు వెన్నమనేని శ్రీదర్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు తంగళ్ళపల్లి మండలంలోని పలు గ్రామల్లో బిజేపి నేతల పర్యటించి అకాల వర్షానికి నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షానికి దెబ్బతిన్న పంట వివరాలను అధికారులు తొందరగా అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందజేయాలన్నారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కాళీ చరణ్, కిసాన్ మోర్చా అద్యక్షుడు జంగం కిషన్, ఓబీసీ మోర్చా అద్యక్షుడు చెర్లపల్లి రవి, మండల ఉపాద్యక్షులు ఇటుకల మహేందర్, సీనియర్ నాయకులు జూకంటి అఖిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

**రాళ్ళవానకు నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన సిపిఐ నాయకులు**

తంగళ్ళపల్లి మండలంలో ఉన్న గ్రామల్లో వడగళ్ళ, రాళ్ళవానకు నష్టపోయిన పంట పొలాలను సిపిఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట నష్టపోయిన బాధిత రైతులను ప్రభుత్తం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అప్పులు చేసి ఆరుగాలం కష్టించి పండించిన పంట నేలపాలవడంతో రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండతల కార్యదర్శి సోమ నాగరాజు, సిపిఐ నాయకులు సోమ రమేష్ గౌడ్, నరేందర్, కట్ల తిరుపతి, రాచర్ల శ్రీకాంత్, గణాది బాబు, శంకర్, రాజు, నాగరాజు, సోమ గణేష్, మసర కంటి రమేష్, మసర కంటి కనకయ్య, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



**ఇబ్రహీంపట్నం, మల్లాపూర్**

## ఘనంగా మార్కండేయ ఆలయ వార్షికోత్సవ వేడుకలు



**మల్లాపూర్, మార్చి 19, ప్రభాతవార్త:-**
మండలంలోని పాతధామ్‌రాజ్‌పల్లి గ్రామంలో భక్త మార్కండేయ ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మంగళావరం రోజున అర్చకులు బాల్య పెళ్ళి ప్రభాకర్ శర్మ చేత పద్మశాలి కుల సభ్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక యాగం, శివపార్వతుల కల్యాణోత్సవం, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజవర్గం ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి నర్సింగరావు పాల్గొని కళ్యాణోత్సవాన్ని తిలకించారు. ఆలయ కమిటీ సభ్యులు పలువురుని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆలయ వార్షికోత్సవానికి వచ్చిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పద్మశాలి కులస్తుల ఆద్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల పద్మశాలి అద్యక్షులు అయ్యోరి దశరథం, ఆలయ కమిటీ అద్యక్షులు అలిశెట్టి రాములు, ద్యావనపల్లి ప్రతాప్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం

**తంగళ్ళపల్లి, మార్చి 19, ప్రభాతవార్త:-**
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పడగల మానస అధ్యక్షత సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. ఈ సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీలు మండలంలో ఉన్న సమస్యలను లేవనెత్తగా సంబంధిత అధికారులు ఆ అంశాలపై వివరణ ఇచ్చారు. విద్యుత్, మిషణ్ భగీదథ, త్రాగు నీటి, ఆర్టీసీ, టీ ఫైబర్ సమస్యలపై సంబంధిత అధికారులు నిర్లక్షంలగా వ్యవహరింస్తూ ప్రజలను ఎన్నో బబ్బందులకు గురి చేస్తున్నారని ఎంపీటీసీలు బైరనేని రాము, రాగుల రాజిరెడ్డి, కుంటయ్య చర్చకు పట్టుపట్టి సమవేశంలో అధికారులను నిలదీశారు. దీనిపై ఎంపీఓ జోగం రాజు కలుగజేసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పడంతో ఎంపీటీసీ సభ్యులు శాంతించారు. తాసిల్దార్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రేషన్ కార్డులలో పేర్లు ఎక్కని వారిని, మాత్రమే యూడ్ చేస్తున్నామని నూతన రేషన్ కార్డులు తీసుకోవడం లేదని మరి కొద్ది రోజుల సమయం పడుతుందని ప్రజలు గమనించాలని సమావేశంలో తెలిపారు. అనంతరం ఎంపీపీ పడగల మానస మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలాన్ని దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాల అందివ్వడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని అన్నారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకునే విధంగా అధికారులు పంట అంచనావేసి సంబంధిత జిల్లా అధికారులకు నివేదిక పంపాలని వెంటనే రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలిన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వెంకటలక్ష్మి, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, ఎంపీవో జోగం రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.



## జనశక్తి నక్సలైట్ల పేరు చెప్పితే పోలీస్‌లకు ఫిర్యాదు చేయాలి

**-పార్టీ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తి అరెస్ట్**
**-వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి**



**కోనరావుపేట,ప్రభాతవార్త:**
జనశక్తి నక్సలైట్ల పేరిట ఎవరైనా ప్రజలను బెదిరించి,డబ్బులు వసూళ్లకు పాల్పడితే పోలీస్‌లకు ఫిర్యాదు చేయాలని వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారీ తెలిపారు.జనశక్తినక్సలైట్‌మని చేప్పి ప్రజలను భయబ్రాంతులకు గురి చేసి, డబ్బులు వసూళ్లకు పాల్పడిన చెన్నమనేని పురుషోత్తమరావు అనే వ్యక్తిని కోనరావుపేట పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ తరలించగా, వాటి వివరాలను డీఎస్పీ నాగేంద్రచారీ విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ప్రభుత్వ నిషేదిత విప్లవ సంస్థ అయిన జనశక్తి అరుణోదయ సంస్థలలో పని చేస్తున్నానని నమ్మబలికి, ప్రజలను బెదిరింపులకు పాల్పడుతున్న బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామానికి చెందిన పురుషోత్తమరావును అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. విప్లవ పార్టీ ఫండ్ పేరిట ఎవరైనా ఫోన్‌లు చేసి, బెదిరించిన, లేక ఒత్తిడి తీసుకవచ్చిన సమీపంలో ఉన్న పోలీసులను అశ్రయించాలన్నారు. జనశక్తి పార్టీ ఈ ప్రాంతంలో పూర్తిగా తుడిచిపెట్టుకపోయిందనీ, ప్రజలు విప్లవ పార్టీల పై నమ్మకం లేదన్నారు. ఎవరైనా ప్రజలను భయపెట్టాలనీ చూసిన, బెదిరించిన చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట విరుద్ధంగా ఎవరూ వ్యవహరించిన ఉపేక్షించేది లేదని, చట్టపరిధిలోనే అందరూ ఉండాలన్నారు. లేని పక్షంలో కేసుల పాలై బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దనీ డీఎస్పీ నాగేంద్రచారీ సూచించారు.

## ఆ సెంటర్లలో ఆది నుండి ఆటంకాలే

**– ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు**

**పాలకుర్తి, ప్రభాత వార్త:**
పదవ తరగతి పరీక్షల నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఒకవైపు అధికారులు చెబుతుంటే ఆ సెంటర్లలో పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఆది నుండి ఆటంకాలను ఎదుర్కొంటున్నారు. దీంతో పరీక్షలు రాస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో గత రెండు రోజుల క్రితం ప్రారంభమైన పదవ తరగతి పరీక్షల్లో భాగంగా బసంత్ నగర్ ఇండియా మిషన్ పాఠశాల, జయ్యారం జిల్లా పరిషత్ పాఠశాలలలో సెంటర్లు ఏర్పాటు చేశారు. మొత్తం 325 మంది విద్యార్థులు ఈ రెండు సెంటర్ల ద్వారా పరీక్షలు రాస్తున్నారు. ఇండియా మిషన్ పాఠశాలలో 225 మంది, జయ్యారంలో 100 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. ఐఎమ్ఎస్ లో పరీక్షలు రాస్తున్న విద్యార్థులు మొదటి రోజు నుండే ఇబ్బందికర పరిస్థితి సరిచూడాల్సి వచ్చింది. సాంకేతిక కారణాలతో మొదటి రోజు 20 నిమిషాలు ఆలస్యంగా విద్యార్థులు పరీక్ష మొదలుపెట్టారు. దీంతో విద్యార్థులు కొంత సమయభావాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే విద్యార్థులు ఇబ్బందులు కొనసాగుతున్నాయి. ఈ సెంటర్లలో మూడు, నాలుగు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులు తమ స్కూల్ బస్సుల్లో సెంటర్లకు వస్తున్నారు. ఇలా వచ్చే విద్యార్థులను దాదాపు కిలోమీటర్ దూరంలోనే దింపివేయడంతో విద్యార్థులు సెంటర్ కు నడిచి రావాల్సి వస్తుంది. ఉదయం పూట కొంత ఎండవేడి లేనప్పటికి మధ్యాహ్నం వెళ్ళేటప్పుడు ఎండలో వెళ్ళాల్సి వస్తుంది. దీనివల్ల విద్యార్థులు తీవ్ర అలసటకు గురై ఇబ్బందుల పాలవుతున్నట్లు తల్లిదండ్రులు పేర్కొన్నారు. అంతదూరం నుండి నడిచి రావాలని మరి ఎవరు ఆదేశాలు ఇచ్చారో తెలియదు గాని ఇది మాత్రం విద్యార్థులకు ఇబ్బందికరంగా మారింది. కాబట్టి అధికారులు ఈ విషయంలో పునరాలోచన చేసి తమ పిల్లలకు ఇబ్బంది కాకుండా చూడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# కవితను అరెస్టు చేయడం సరికాదు

## పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడానికే పన్నాగాలు

## జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్‌రావు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఎమ్మెల్యే కవితను అరెస్టు చేయడం సరికాదని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు.జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీలు లేకుండా చేయాలని మోడీ ఈడిని వాడుతున్నారు.ఎంపి ఎన్నికల్లో భారాసా విజయం పక్కాగా సాధిస్తామని అన్నారు.జెడ్పి చైర్మన్ దావ వసంత మాట్లాడుతూ కవిత అరెస్టు రాజ్యాంగ విరుద్ధం మోడీ హైదరాబాద్ రాగానే వెంటనే ఈడి వచ్చింది.ఉద్యమ నాయకులు కెసిఆర్ ప్రతిష్టను దెబ్బ కొట్టడం బిజెపి లక్ష్యం అబద్దాలతో తప్పుడు కేసులతో పార్లమెంట్‌లో గెలవాలని కుట్ర పూరిత చర్య,కడిగిన ముత్యంలా కవిత మళ్లీ వస్తారు.సుప్రీంకోర్టులో కేసు ఉండగానే ఎలాంటి ముందస్తు నోటీస్ లేకుండా అరెస్టు చేశారు.ఎన్నికల ముందే అరెస్టు అనేది ఎన్నికల స్టంట్.ఈడి మోడీ జైలు సంస్థ.బిజెపి అధికారంలో ఉండగా ఉత్తమ పార్లమెంట్ అవార్డు తీసుకున్న మహిళా ఎంపి కవిత.బిజెపిలో చేరితే ఎలాంటి కేసులు ఉన్నా వాషింగ్ పౌడర్ నిర్మల స్వచ్ఛంగా మారుతారు.రైతులకు నీళ్లు ఇచ్చి ఆదుకోవాలి.కోరుట్ల డా.సంజయ్ ఎమ్మెల్యే.డబ్బులు చేతులు మారాయి అన్నదానికి ఆధారాలు లేవు.దేశంలో ఈడి కేసుల్లో దోషులుగా తేలింది.శూన్యం తప్పుడు కేసులు పెట్టడం మోడీకి కొమ్ము కాయడం ఈడి పని.ఈడి కేసు ఉన్న వారు మోడీని కలిస్తే కేసు ఉండదు.ఎన్నో ఆధారాలు మనం చూశాం.కెసిఆర్ తెలంగాణ దాటి వస్తే బిజెపికి మనుగడ ఉండదు అని అక్రమ కేసులు.బిజెపి నాయకులు స్క్రిప్ట్ ఈడి యాక్షన్ అని అన్నారు.బిజెపి అల్లిన ఒక కల్పిత కథ లిక్కర్ స్కాం.చోటా బాయ్,భడే బాయ్ ఇద్దరూ పార్టీ సిద్దాంతాలు కాదని కలిసి పోయారు.బిఆర్ఎస్ ప్రజల్లో బలంగా ఉందని,బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టి ప్రజలను తప్పుదోవ పటిస్తున్నారని అన్నారు.మీడియా సైతం లిక్కర్ కేసులో నిజానిజాలు బయట పెట్టాలని కోరుతున్నానన్నారు.ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని,ఎన్నో దపాలుగా కవితను ఈడి ప్రశ్నించారు వారు సమాధానం కూడా చెప్పారు.మోడీ అదికార బలం తోనే ఈడి అక్రమ అరెస్టు.కవిత అరెస్టులో ఎలాంటి చట్టపరమైన ఆధారాలు లేవు.ప్రజలు,న్యాయం కవిత పక్షాన ఉంది.జగిత్యాల,ప్రజల పక్షాన కవితకు సంఘీభావం తెలుపుతున్నాను.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్,మండల అధ్యక్షుడు బాలముకుందం,బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలల్లోకి తీసుకెళ్లాలి

త్రిపురారం,19మార్చి,ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం కల్పించాలని బిజెపి సాగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంకణాల నివేదిత రెడ్డి అన్నారు.మంగళవారం మండల పార్టీ కన్వీనర్ కటికం మల్లిఖార్జున్ ఆధ్వర్యంలో లాభార్థి అభియాన్ సంపర్క్ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంతో అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను బూత్‌స్థాయి నాయ కులు,క ార్యకర్తలు గడపగడపకు వెళ్లి వివరించాలన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో నల్లగొండ పార్టీ లోక్‌సభ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని గెలిపించేలా పని చేయాలన్నారు.అనంతరం పార్టీలో చేరిన సిద్ధాంతి కృష్ణ,కర్ర జానకిరాంరెడ్డి,ఆర్ఎస్ఎస్ సైదులు,బొల్లం సైదులు,పాల్గోతు రాజేష్, ధనావత్ సంపత్‌లకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పేందోటి శిరీష, హరీష్, నరసింహ, భిక్ష పతి,సోవ ఎయ్య,శ్రీ నివా ,ఉ న్నా రు.



# ప్రజలు తమ అరోగ్యం పట్ల అవగాహన కలిగియుండాలి

## -ప్రోగ్రామ్ అఫీసర్ నర్సింగ్ కోటయ్య

*మిర్యాలగూడ, మార్చి 19 ప్రభాతవార్త*

కెఎన్ఎం డిగ్రీకళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శీతాకాల ప్రత్యేక శిబిరంలో భాగంగా ఐదవ రోజైన మంగళవారం మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిక్షమయ్య అధ్యక్షతన ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తూ నినాదాలు చేస్తూ ప్రజలను చైతన్యపరచడానికి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. నేషనల్ హెల్త్ స్కీమ్ వైద్య బృందం, జ్యోతిబ్లడ్‌బ్యాంక్ అధ్వర్యంలో 70మందికి వైద్య, రక్త పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అఫీసర్ నర్సింగ్ కోటయ్య మాట్లాడుతూ ప్రజలు తమ అరోగ్య పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరికి తమ బ్లడ్‌గ్రూప్ తెలవాలన్నారు. అపద సమయంలో తమ బ్లడ్‌గ్రూప్ తెలిసినా, ఇతర బ్లడ్ గ్రూప్ తెలిసినా అదపలో ఉండి రక్తం అవసరమైన వారికి రక్తదానం చేయవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్, డాక్టర్ టి.రవి, జ్యోతి, బ్లడ్‌బ్యాంక్ టెక్నిషియన్‌లు ఎం.సైదులు, ఎస్‌కె జాఫర్, ఫార్మసిస్ట్ శైలజ, ఏఎన్ఎం అంజమ్మ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




# రాజన్న సిరిసిల్ల వార్త

సిరిసిల్లాటౌన్, తంగెళ్లపల్లి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీరన్నపల్లి, గంభీరావుపేట

## లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం స్థలం కబ్జాకు గుదవుతుంది

-ఆలయ కమిటీ చైర్మన్ శంకర్



రుద్రంగి, మార్చి 19, ప్రభాతవార్త:-

రుద్రంగి మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ స్థలానిన అక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ చైర్మన్ కొమురె శంకర్ అన్నారు. మంగళవారం రుద్రంగిం మండల కేంద్రంలో విలేకరుతో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ స్థలాన్ని గుర్తుతెలియని వారు అక్రమించి నిర్మాణం చేపడుతుననఆనరన్నారు. లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి 5 ఎకరాల పట్ట ఉందని, ఆలయ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేపడుతున్న వారిపై సంబంధిత అధికారులకు పిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, ఆలయ కమిటీ సభ్యులు దాసరి గంగారాజం, పడాల శంకర్లతో పాటు తదితరులు పాల్గొనాన్నరు.

## జాతీయ పక్షిని చంపిన నిందితుల అరెస్టు



పెగడపల్లి,ప్రభాతవార్త :

జాతీయ పక్షి నెమలిని వేటాడి చంపిన నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపుతున్నట్లు జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ తెలిపారు.పెగడపల్లి పోలీస్ స్టేషన్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జాతీయ పక్షి నెమలిని తుపాకితో కాల్చి చంపిన నిందితులు గంగాధర మండలం లక్ష్మిదేవిపల్లి గ్రామానికి చెందిన నలువాల సత్యనారాయణ,మల్యాల మండల కేంద్రానికి చెందిన జువ్వాజి రాజును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు డిఎస్పీ తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు ప్రకారం ఈనెల 18న సాయంత్రం దోమలకుంట గ్రామ శివారులో లైసెన్సు లేకుండా సంచరించి తూపాకితో నెమలిని కాల్చి చంపి దానిని తమ కారులో తీసుకొని వెళ్తుండగా తగు సమాచారం మేరకు జగిత్యాల డిఎస్పీ రఘుచందర్,మల్యాల సిఐ రవి పర్యవేక్షణలో పెగడపల్లి ఎస్సై రామకృష్ణ పోలీస్ సిబ్బందితో నెమలిని ,స్పోర్టింగ్ రైఫిల్ అని రాసి ఉన్న ఒక తుపాకిని వాటితో పాటు 34 తూటాలు,కాల్చిన ఒక తూట యొక్క కాలి భాగం,ఒక గొడ్డలి,హుండాయ్ కంపెనీకి చెందినకారును నిందితుల నుండి స్వాధీనం తీసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో మల్యాల సిఐ రవి,పెగడపల్లి ఎస్సై రామకృష్ణ,పోలీస్ సిబ్బంది ఉన్నారు.నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన పెగడపల్లి పోలీస్‌స్టేషన్ సిబ్బందిని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అభినందించారు.

# మానేరులో అక్రమ వసూళ్లకు చెక్

- ఎట్టకేలకు కదిలిన అధికార యంత్రాంగం - మట్టి రోడ్డు తొలగించిన అధికారులు

వార్త కథనానికి స్పందన





**ముత్తారం, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి గ్రామాల మధ్య మానేరుపై మట్టి రోడ్డు పోసి చేపడుతున్న అక్రమ వసూళ్లకు ఎట్టకేళకు చెక్ పడింది. రోజుకు వందలాది వాహనాల నుంచి గడిచిన మూడు నెలల పాటు అక్రమంగా వసూళ్లకు పాల్పడ్డారు. వాహనానికి ఇంత అని నిర్దేశించుకొని మరీ దర్జాగా నిలువు దోపిడీ చేశారు. ద్విచక్ర వాహనాలకు 30 రూపాయలు, నాలుగు చక్రాల వాహనాలకు 100 రూపాయలు, ఇసుక లారీలకు 1000 రూపాయల చొప్పున నిలువుదోపిడీ చేసి మూడు నెలల కాలంలోనే లక్షలాది రూపాయలు వసూళ్లు చేసి జేబులు నింపుకున్నారు. దీనిపై ఈ నెల 13న 'మానేరులో మట్టి పోసి అక్రమ వసూళ్లు' అనే శీర్షికన వార్త దినపత్రికలో కథనం ప్రచూరితం అయ్యింది. దీనిపై వారం రోజుల తరువాత ఎట్టకేళకు అధికార యంత్రాంగం కదిలింది. మంగళవారం రెవెన్యూ, పోలీస్, మండల పరిషత్, ఆర్అండ్బి అధికారులు మానేరులో అక్రమంగా మట్టి రోడ్డు వేసి వసూళ్లకు పాల్పడుతున్న టోల్ గేట్ వద్దకు వెళ్లి అడ్డగించారు. ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి రోడ్డు వేసి, అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నారని నిర్ధారణకు వచ్చారు. మానేరులో అక్రమంగా ఏర్పాటు చేసిన మట్టి రోడ్డును పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల సరిహద్దు వద్ద జెసిబి సహాయంతో మట్టి రోడ్డును తొలగించారు. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. కార్యక్రమంలో ఎస్ఐ మధుసూదన్ రావు, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ భవానీ ప్రసాద్, ఎంపీఓ వేణు మాధవ్, ఆర్అండ్బి ఎఇ రఫీ, ఓడేడు పంచాయతీ కార్యదర్శి స్వప్న, పలు శాఖల అధికారులున్నారు.

## లోక్ సభ ఎన్నికల దృష్ట్యా జిల్లా సరిహద్దులో ఆరు చెక్ పోస్ట్లు ఏర్పాటు

- చెక్ పోస్ట్ల వద్ద 24గంటలో పకడ్బందిగా తనిఖీలు
- ప్రతి వాహన్ని క్షుణంగా పరిశీలించాలి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** లోక్ సభ ఎన్నికల దృష్టా జిల్లా సరిహద్దులో 6 చెక్ పోస్టులు ఏర్పాటు చేసి మద్యం డబ్బు ఇతర అక్రమ రవాణా జరగకుండా పకడ్బందిగా చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. మంగళవారం తంగాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లెళ్ల ఏర్పాటు చేసిన చెక్ పోస్టు తనిఖీ, విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి వివరాలను జిల్లా ఎస్పి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ చెక్ పోస్టులో ప్రతి వాహన్ని క్షుణంగా పరిశీలించాలని వివరాలు సేకరించాలని అన్నారు. అక్రమ రవాణా, సాంఘిక కార్యక్రమాలు జరగకుండా పకడ్బందిగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా జిల్లెళ్ల, పెద్దమ్మ చెక్ పోస్ట్, వెంక్రటావ్ పల్లి చెక్ పోస్టు, ఫజుల్ నగర్ చెక్ పోస్టు, కొదురుపాక చెక్ పోస్ట్, మనాల క్రాస్ రోడ్ చెక్ పోస్టలలో పకడ్బంది చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో మద్యం, డబ్బు సరఫరా కాకుండా జిల్లాలో పటిష్ట నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల కోడ్ అమలు ఉన్నందున తప్పనిసరిగా ప్రతి ఒక్కరు ఎన్నికల నిబందనలు పాటించాలని సూచించారు. తనిఖిలలో సరైన అధారలు లేకుండా 50వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకవెళ్లినట్లుయితే సీజ్ చేయడం జరగుతుందని అన్నారు. అత్యవసర వైద్యం కళాశాల ఫీజులు వ్యాపారం పెళ్లిళ్ల ఇతర అవసరాలకు డబ్బులను తీసుకెళ్తున్న వారు సరైన పత్రాలతో డబ్బులు తీసుకెళ్లాలని సూచించారు. వాహనాలు తనిఖీలకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## తొమ్మిదేళ్ల తరువాత మంథనిలో ఎగిరిన కాంగ్రెస్ జెండా

- మున్సిపాలిటిపై జెండా పాతిన కాంగ్రెస్

**మంథని - ప్రభాతవార్త :** మంథని పట్టణంలో తొవి మ్మిది సంవత్సరాల తరువాత తిరిగి కాంగ్రెస్ జెండా ఎగిరింది. గత తొమ్మిది సంవత్సరాల క్రితం మంథని మేజర్ గ్రామపంచాయితీగా ఉన్న సమయంలో జరిగిన పంచాయితీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పుట్ట వైలజ సర్పంచ్గా ఎన్నికకగా తిరిగి మంథని మేజర్ గ్రామపంచాయతీ మున్సిపాలిటిగా మారిన తరువాత జరిగిన తొలి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ 13స్తానాలకు గాను 11స్తానాల్లో కౌన్సిలర్లు విజయం సాధించి తొలి మున్సిపల్ ఛైర్పర్సన్గా తిరిగి పుట్ట శైలజ ఎన్నికైనారు. నాలుగు సంవత్సరాల అనంతరం జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో అవిశ్వాసం రూపంలో బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఛైర్పర్సన్ను వైస్ఛైర్మన్ను పదవుల నుండి తొలగించి మిగిలిన సంవత్సరం కాలానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన పెండ్రు రమ సురేష్రెడ్డిని కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నుకునా న్నరు. 9 సంవత్సరాలుగా మంథని పట్టణంపైన బిఆర్ఎస్ పార్టీ రాజకీయంగా ఆదిపత్యం సాధించింది. ప్రస్తుతం ఇదే మున్సిపాలిటిపైన కాం గ్రెస్ జెండా ఎగురవేసి కాంగ్రెస్ పార్టీ తనసత్తాను నిరూపించుకుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంథని ఎమ్మెల్యేగా ఉన్న శ్రీధర్బాబు మంథని పట్టణంలో అభివృద్ది పరంగా ముందుకు సాగకుండా బిఆర్ఎస్ పార్టీ పక్షాన కొంత ఇబ్బందులు కల్గించటంతో పాటు అధికార కార్యక్రమాలకు సైతం ఎమ్మెల్యేను మున్సిపల్ పాలకవర్గం పక్కన పెట్టిన సందర్బాలు ఉన్నాయి. దీనితో మంథని మున్సిపల్లో అభివృద్ది అంతంత మాత్రంగానే ఉండిపోయింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆరెఎస్ పార్టీ ఓటమి పాలు కావటతో పాటు మంథని ఎమ్మెల్యేగా విజయం సాధించిన శ్రీధర్బాబు రాష్ట్రంలో కీలక మంత్రిపదవుల్లో ఉండటంతో ప్రస్తుతం మంథని మున్సిపాలిటి సైతం కా ంగ్రెస్ పార్టీ హస్తగతం కావటంతో రానున్న సంవత్సర కాలంలో మంథని మున్సిపాలిటి అన్ని రంగాల్లో అబివృద్ధి చెందే అవకాశం ఉంది. మంథని మున్సిపాలిటిని మాడల్ మున్సిపాలిటిగా మార్చటానికి అని న్నవిధాలుగా సహాకరాలు అందిస్తామని స్వయంగా మంత్రి శ్రీధర్బాబు ప్రకటించటంతో ఇక రానున్న సంవత్సరం కాలంలో మంథని మున్సిపాలిటి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మంథని మున్సిపల్ ప్రజలు భావిస్తున్నారు.




**- అధిష్టానం అప్పగించిన భాధ్యతను నెరవేర్చినా**

**- డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్**



మంథని మున్సిపాలిటిపైన కాంగ్రెస్ జెండా ఎగురవేసే విధంగా చూడాలని తనకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు, దుద్దిళ్ల శ్రీనుబాబు ఇచ్చిన ఆదేశాల మేరకు మంథని మున్సిపాలిటిపైన కాంగ్రెస్ జెండాను ఎగురవేయటంలో అందరి సహాకారంతో సపలీకృతమైనామని డిసిసి అధికార ప్రతినిధి, మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ అన్నారు. 13మంది కౌన్సిలర్లలో 11మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు ఉండగా కేవలం ఇద్దరు మాత్రమే కాంగ్రెస్ కౌన్సిలర్లు ఉన్నారని ఈ సమయంలో తాను బిఆర్ఎస్ కౌన్సిలర్లతో మాటా ్లడి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి 7గురు బిఆర్ఎస్ కౌన్సిలర్లను కాంగ్రెస్ పార్టీలో చేరేవిధంగా చూడటం జరిగిందన్నారు. అదేవిధంగా మంత్రి శ్రీధర్బాబు, శ్రీనుబాబు సహాకారంతో వారి సూచనల మేరకు కౌన్సిలర్లతో అవిశ్వాస నోటీసు ను కలెక్టర్కు అందించటంతో పాటు వారిని క్యాంపు తీసుకెళ్లి అవిశ్వాసం తీర్మాణం నెగ్గేవిధంగా చూడటం జరిగిందన్నారు. తరువాత మున్సిపల్ ఛైర్పర్సన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక విషయంలో అధిష్టానంతో పలుమార్లు సంప్రదింపులు జరిపి ఛైర్పర్సన్, వైస్ ఛైర్మన్ అభ్యర్థులను పార్టీ పరంగా ఎంపిక చేసి వారి ఎన్నిక ఏగ్రీవంగా జరిగేవిధంగా చూడటం జరిగిందన్నారు. ఈ అవిశ్వాస ప్రక్రియకు తనకు కౌన్సిలర్లు అందరు పూర్తిస్థాయిలో సహాకారం అందించారని ఆయన తెలిపారు. ఏది ఏమైన 9సంవత ్సరాల తరువాత మంథనిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురటం తనకు ఎంతో సంతోషంగా ఉందని అని అన్నారు.

## నిబంధనల ప్రకారం నడుచుకోండి

- ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడండి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో అధికారులంతా నిబంధనల ప్రకారం పని చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మంగళవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లతో వివిధ పథకాల కింద ఇప్పటికే ప్రారంభించిన అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అత్యవసరమైన విద్యుత్తు, తాగునీటి సరఫరాకు ఆటంకం కలుగకుండా చూడాలని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో అధికారులు అంత అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. నిబంధనలు పాటించకపోతే ఇబ్బందులు పడాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రారంభించిన అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, సీపీఓ కొమురయ్య, ఇరిగేషన్ ఎస్ఈ శివకుమార్, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ గంగాధర్, కరీంనగర్ మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు ఎండిపోకుండా షేడ్ నెట్స్ ఏర్పాటు చేయండి

- అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ



**పాలకుర్తి, ప్రభాత వార్త:** వేసవికాలం దృష్ట్యా ఎండలు ముదిరే అవకాశం ఉండడంతో మొక్కలు ఎండిపోకుండా షేడ్ నెట్స్ ఏర్పాటు చేయాలని అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణ శ్రీ మండలంలో పర్యటించారు. మండలంలోని రానాపూర్ నర్సరీ, పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వచ్చే హరితహారానికి నిర్దేశించిన మొక్కలను సిద్ధం చేసుకోవాలని, అందుకోసం ఇప్పటి నుండి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని పేర్కొన్నారు. ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్త వాటిని నాటాలని ఆమె సూచించారు. నర్సరీ ముందు గేటుతో పాటు సూచికను ఏర్పాటు చేసుకోవాలని ఆమె అధికారులతో పేర్కొన్నారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ జయ్యారం పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంత మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారో వివరాలను సేకరించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు సజావుగా నడిచేలా చూడాలని ఆమె ఆదేశించారు. ఆమె వెంట ఎంఈవో సంపత్ రావు, ఎంపిడివో శశికళ, ఎంపిఓ షబ్బీర్ పాషా, ఇతర సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేయాలి

- కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలు నందు మంగళవారం కమిషనరేటులోని అన్ని విభాగాలు అధికారులు, పోలీస్ స్టేషన్ల ఎస్హెచ్ఓలతో కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి రానున్న లోక్సభ ఎన్నికల నిర్వహణతో పాటుగా, నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ.. అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఎన్నికల నియమావళి అమలుకు పటిష్ట చర్యలు చేపట్టాలని, అధికారులందరికీ అవగాహన కల్పించారు. ఎటువంటి ఉల్లంఘనైనాసరే సంబంధిత సెక్షన్ల ఆధారంగా కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శాంతిభద్రతలు ఏ. లక్ష్మీనారాయణ, ఏసీపీలు నరేందర్, వెంకటరమణ, శ్రీనివాస్, శ్రీనివాస్(ఎస్బి), మాధవి, విజయ్కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అందరినీ కలుపుకొనిపోయి అభివృద్ధికి కృషి చేస్తా

**- నూతనంగా నియమితులైన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** అందరినీ కలుపుకొనిపోయి సుడా పరిధిలో అభివృద్ధికి కృషి చేస్తానని నూతనంగా నియమితులైన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం అందరి సహకారం వల్లే నాకు సుడా చైర్మన్ నియామకం జరిగిందని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా అప్పటి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం చేసి పార్టీ ఇచ్చిన కార్యక్రమాలు విజయవంతం చేయడంలో పనిచేసిన వారందరికీ కూడా పదవులు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. సహకరించిన మీడియా మిత్రులదరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, అఖిల్, కుర్ర పోచయ్య, స్వామి గౌడ్, బొబ్బిలి విక్టర్, ఖంరొద్దీన్, దన్న సింగ్, నెల్లి నరేష్, మెతుకు కాంతయ్య, షేహెన్ష, పొరండ్ల




రమేష్, గంగుల దిలీప్, కీర్తి కుమార్, షబానా మహమ్మద్, ముల్కల కవిత, జ్యోతి రెడ్డి, ఊరడి లత, మేరాజ్, మహాలక్ష్మి, తిరుమల, మహమ్మద్ భారీ, బషీర్, అష్రఫ్ తదితరులు పాల్గొన్నారు.




## జోరుగా లారీలల్లో ఇసుక రవాణా

**- పోలీస్ స్టేషన్‌కు తరలించిన ఇసుక లారీలు**



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** మండలంలోని పెద్దరాతుపల్లి గ్రామం నుంచి ప్రతిరోజు ఇసుక ట్రాక్టర్ల యజమానులు లారీలలో అక్రమంగా ఇసుకను నింపి పంపిస్తున్నారు. ఈ విషయంపై పోలీసులు సమాచారం మేరకు మూడు లారీలను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పెద్దరాతుపల్లి గ్రామానికి చెందిన కొందరు ట్రాక్టర్ల మజమానులు మానేరు నుంచి ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలిస్తూ ఎక్స్వేటర్ల సహాయంతో లారీలలో నింపి పంపిస్తున్నారు. గత రెండు నెలలుగా ఈ ఇసుక ఈ వ్యాపారం చీకటి దందా కొనసాగుతోంది. ఇప్పటికే మానేరు నుంచి అక్రమంగా వందలలారీల ఇసుక తరలించినట్టు సమాచారం. రెవిన్యూ అధికారులు, పోలీసులు ఇటీవల ట్రాక్టర్ మజమానులను ఎన్నిసార్లు హెచ్చరించిన ఇసుక దందా మానడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం మానేరులో నీరు లేక మానేరు పరివాహక రైతులు సాగునీటి కోసం ఎంతో ఇబ్బందులు పడుతున్నామని, ట్రాక్టర్ మజమానులు ఇసుకను అక్రమంగా లారీలల్లో తరలిస్తే మానేరులోని ఇసుకంత పోయి మట్టి తేలి భూగర్భ జలాలు అడగండి రెండు పంటలకు సాగునీరు ఎలా అందుతుందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత మైనింగ్ అధికారులకు ఎన్నిసార్లు వివరించిన వారి స్పందనే లేదని రైతులు పేర్కొంటున్నారు. ప్రతిరోజు అర్ధరాత్రి ఇసుక ట్రాక్టర్లు ద్వారా ఇసుకను తరలించి ఎక్సివేటర్ల ద్వారా సుమారు నాలుగు ఐదు లారీలల్లో నింపి పంపుతున్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై స్పందించిన ఎస్సై ఓంకార్ యాదవ్ మంగళవారం పెద్దరాతుపల్లి గ్రామానికి చెందిన అక్రమంగా ఇసుకను తరలించే ట్రాక్టర్ల యజమానులను పోలీస్ స్టేషన్ పిలిపించి హెచ్చరించారు. లారీల ద్వారా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటానని అన్నారు. మూడు లారీలను పోలీస్ స్టేషన్‌కు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇసుక మాఫియా పై మైనింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని మానేరు పరివాహక రైతులు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పోషకాహార లోపంలేని నవసమాజాన్ని నిర్మించాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**






**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త** నేటి సమకాలిన ఆధునిక సమాజంలో బలవర్ధకమైన ఆహారాలను గుర్తించి వాటికి ప్రాధాన్యత ఇవ్వకుండా కేవలం రంగు, రుచి కల్గిన పదార్థాలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల పుట్టబోయే బిడ్డలు, పుట్టిన బిడ్డలు అనేక లోపాలతో బాధపడుతున్నారని, నేటి మహిళమణులు పోషకాహార లోపంలేని నవసమాజాన్ని నిర్మించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలోని ప్రకాషం కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె)లో "పోషణ్ పక్వాడ్" కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హజరైయ్యారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్నపిల్లలు, కౌమరదశలో ఉన్న బాలికలు పరిపూర్ణ ఆరోగ్యం కోసం పోషణ్ పక్వాడ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. ఈ పౌష్టికాహార సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరు ముందుకురావాలని కలెక్టర్ సూచించారు. హుజురాబాద్ ఐసిడిఎస్ సిడిపివో తిరుమల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో మహిళలు హజరైయ్యారు. విలువలున్న మిల్లెట్స్‌పై మహిళలకు అవగాహన కల్పించాలని వాటిని ఆహారంలో నిత్యం సమపాలల్లో భాగం చేసుకుని, గర్భిణీ మహిళలు, చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాలలో ఆరోగ్యవంతమైన పోషకాహారం అందిస్తున్నారని డిడబ్ల్యూవో సరస్వతి అన్నారు. గర్భిణీ మహిళల నుంచి చిన్నారుల వరకు అంగన్వాడీ కేంద్రాలలో ఆరోగ్యవంతమైన పోషకాహారం అందిస్తున్నారని దానిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అంగన్వాడీ కేంద్రాలలో కిచన్ గార్డెన్‌లు ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. పిల్లల్లో శారీరకంగా, మానసికంగా గ్రోత్ మానటరింగ్, గర్భిణీలు, తల్లులు తీసుకునే ఆహారం పోషక విలువలు ఉండే ఆకుకూరలు, కూరగయాలు తీసుకోవడం వల్ల రక్తహీనత, ఐరన్, విటమన్-సి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసకోవాలని అన్నారు. పోషణ్ పక్వాడ్ కార్యక్రమాలతో మహిళలు అనారోగ్యాలకు గురికాకుండా రోగరహిత సమాజానికి బాటలు వేస్తారని అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డబ్ల్యూడివో సరస్వతిలు అన్నారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతం నిర్వహించారు. బాలింతలకు చిన్నారులకు పోషకాహారంతో తయారు చేసిన పదార్థాలను అన్నప్రాసాన, అక్షరాభ్యస కార్యక్రమం నిర్వహించారు. బాలింతలకు, చిన్నారులకు పోషకాహారాలతో చేసిన పదార్థాలను అందించారు. జమ్మికుంటకు వచ్చిన కలెక్టర్ పమేలా సత్పతికి ఐసిడిఎస్, కెవికె శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ నాగర్జున, ఆర్డివో రమేష్‌బాబు, డిప్యూటీ డిఎంఆండ్‌హెచ్‌వో డాక్టర్ చందు, మున్సిపల్ కమీషనర్ యండి అయాజ్, ఎంపిడివో భీమేష్, ఇంచార్జి తహసిల్దార్ శ్రీనివాస్, కెవికె శాస్త్రవేత్తలు వెంకటేశ్వర్‌రావు, ప్రశాంతి, వేణుగోపాల్, విజయ్, చందన, వరుణ, సంధ్యారాణి, యం రమాదేవిలతో పాటు అంగన్వాడీ టీచర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

**- వడగళ్లతో నష్టపోయిన రైతులకు ఎకరాకు పదివేలు ఇవ్వాలి**

**- స్థంభం విరిగిపడి మృతి చెందిన కుటుంబానికి 10 లక్షలు అందించాలి**

**- కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్**

**సిరిసిల్ల బ్యూరో, మార్చి 19, ప్రభాతవార్త :** వడగళ్ల వర్షం కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు పది వేల రూపాయలు అందించి ఆదుకోవాలని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. ముస్తాబాద్ మండల కేంద్రంతో పాటు పోత్గల్, సేవాలాల్ తండా, గన్నేవానిపల్లె, తంగళపల్లి మండలం ఓబులాపూర్ గ్రామాల్లో వడగళ్ల వర్షం కారణంగా దెబ్బతిన్న వరి పంటలను వినోద్ కుమార్ పరిశీలించారు. అనంతరం సిరిసిల్ల పట్టణంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముస్తాబాద్ మండల కేంద్రంలో వడగళ్ల వర్షంతో చెట్టు, విద్యుత్ స్థంభం విరిగి పడిన సంఘటనలో మృతి చెందిన ఎల్సాని ఎల్లయ్య కుటుంబానికి పది లక్షల రూపాయల సాయం అందించడంతో పాటు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మృతుడుకి రైతుభీమా చేయడం జరిగిందని ఐదు లక్షల రైతుభీమా సొమ్ము వెంటనే రైతు కుటుంబానికి అందేలా చూడాలని జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి తెలుపడం జరిగిందన్నారు.పంట పొలాలకు కాలువల్లో మోటార్లు వేసుకుని నీళ్లు పారించుకున్న గన్నేవానిపల్లె రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలను ఆయన కోరారు. రైతు రాజ్యం పోయిందని ఇదెక్కడి రాజ్యమంటూ రైతులు గోసపడుతున్నారని సిఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డిలు ఈ అంశంపై వెంటనే స్పందించి రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేసే విదంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ యాసంగి సీజన్‌లో జనవరి చివరి మాసంలో సాగు చేసిన వరి పంటలు పొట్ట దశలో ఉన్నాయని ప్రభుత్వం విద్యుత్ కోతలు లేకుండ సరఫరా చేస్తే పంటలు ఎండకుండ ఉండే అవకాశం ఉందన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు తోట ఆగయ్య, మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, నాయకులు రామ్మోహన్, నర్సయ్య, పట్టణ అద్యక్షుడు చక్రపాణి, రామ్మోహన్, తిరుపతి, మల్లారెడ్డి, నాగరాజు, శ్రీనాథ్ గౌడ్ పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**అధికార యంత్రంగానికి కేటాయించిన విధులు సమన్వయంతో పనిచేయాలి**

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** శ్రీ లక్ష్మి నరసింహస్వామి ధర్మపురి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి అధికార యంత్రాంగం కేటాయించిన విధులను సమన్వయంతో నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర్ అన్నారు.మంగళవారం ఐడివోసిలోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి అధికారులు విధులు నిర్వహించాలని అన్నారు.జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు.ముఖ్యంగా స్వామివారి కళ్యాణోత్సవం, రథోత్సవం, డోలోత్సవం కార్యక్రమాలు పాల్గొననున్నారని, భక్తులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పించడానికి అధికార యంత్రాంగాన్ని నియమిస్తున్నట్లు తెలిపారు.ప్రముఖులు,ముఖ్యులు దర్శనానికి వచ్చే సమయంలో ప్రోటోకాల్ పాటిస్తూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని లోబడి విధులు నిర్వహించాలని సూచించారు.ముఖ్య దేవాలయం,శివాలయంలోకి వెళ్లే భక్తులను క్యూలైన్ నిర్వహణకు అవసరమైన పోలీస్,వాలంటీర్లను నియమించడం జరుగుతుందని,వాహనాల పార్కింగ్‌నకు బ్రాహ్మణ సంఘం, హరిత హోటల్ ప్రక్కన గల ప్రాంతాలలో పార్కింగ్ చేయవలసి ఉంటుందని తెలిపారు. దేవాలయం, మంగళ్‌గడ్డ, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, నిఫ్ కాలేజి, బస్టాండ్ ప్రాంతాలలో మెడికల్ క్యాంపులను నిరంతరంగా ఏర్పాటు చేయాలని అన్నారు. అవసరమైన కొన్ని ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని,త్రాగునీటికి ఇబ్బంది తలెత్తకుండా అన్ని ప్రాంతాల్లో త్రాగునీటి సౌకర్యం కల్పించాలని అన్నారు.తెప్పోత్సవం,డోలోత్సవం జరిగే కోనేరు ప్రాంతంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా బారికేడింగ్ చేపట్టాలని,గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని అన్నారు.అన్నదాన కార్యక్రమాలు జరిగే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని,క్యూలైన్




మెయింటేన్ చేయాలని అన్నారు.సంతోషి మాట విఐపి ఘాట్,మంగళ్‌గడ్డ ఘాట్, హరిత హోటల్ వెనుక భాగాలలో శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని, దేవస్థానం ఆధ్వర్యంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని అన్నారు. స్వామివారికి జరిగే కార్యక్రమాలను పట్టణంలో వివిధ ప్రాంతాలలో చూసేందుకు ఎల్ఇడి స్క్రీన్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.జాతర జరిగే రోజుల్లో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.జాతరలో స్వామివారి దర్శనం చేసుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు రవాణ సౌకర్యాలకుఆర్టీసి బస్సులను అందుబాటులో ఉంచాలని అన్నారు.ఆపదలో ఆదుకునేందుకు విద్యుత్ షాట్ సర్క్యూట్‌ను అదుపు చేయడానికి అగ్నిమాపక వాహనాలను సిద్దంగా ఉంచాలని అన్నారు.జాతర సమయాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా నిరంతర విద్యుత్ సరఫరా అయ్యే విధంగా ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు.పట్టణంలో శానిటేషన్ కార్యక్రమాలను,మున్సిపల్,పంచాయతీ అధికారుల నేతృత్వంలో నిర్వహించాలని అన్నారు.ఆయా విధుల నిర్వహణకు నియమించిన అధికారులకు అవసరమైన కిందిస్థాయి ఉద్యోగులను కేటాయించడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశంలో డిఎస్పీ రఘుచందర్,జగిత్యాల ఆర్డీవో మధుసూధన్,వివిధ శాఖల జిల్లా అధికారులు,దేవాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

**వీణవంక, ప్రభాత వార్త:**

ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ సత్పతి పమేలా వీణవంక మండలంలోని చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మహిళా ఆరోగ్య కార్యక్రమానికి హజరైనా రోగులను వైద్య సేవలు అందుతున్న తీరును అడిగి తెలుసు కున్నారు. ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్, ల్యాబ్ తదితర గదులను పరిశీలించారు. ముదిరిన వ్యాధిగ్రస్తులను గుర్తించి జిల్లా కేంద్రానికి పంపించిన జాబితాను చూసి సంతోషం వ్యక్తం చేశారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి మహిళకు విధిగా నేర్పేలా చూడాలని, ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య పై సంతృప్తి వ్యక్తం చేసి ప్రసావాల సంఖ్య పెరిగేలా చూడాలని వైద్యులను ఆదేశించింది. ఆమె వెంట ఆడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయి, జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి చందు, వైద్యురాలు శ్రీ కీర్తన, ఆయుష్ వైద్యుడు వెంకటేశ్వర్లు, పల్లె దవాఖాన వైద్యురాలుతో సిబ్బంది పాల్గొన్నారు.

# రచ్చబండ దినపత్రిక ఎడిటర్, న్యాయవాది కర్నె చిరంజీవి అస్థమయం

## జమ్మికుంటలో విషాదఛాయలు..

## పలువురి సంతాపం

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**



ఆనాటి 1969 తెలంగాణ ఉద్యమానికి ఉత్తర తెలంగాణ జిల్లాల నుండి కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ కేంద్రంగా రచ్చబండ దినపత్రిక నెలకొల్పి, సంపాదకులుగా 30సంవత్సరాలపాటు పత్రికను నిర్విఘ్నంగా కొనసాగించిన సీనియర్ జర్నలిస్టు రచ్చబండ ఎడిటర్, ప్రముఖ న్యాయవాది కర్నె చిరంజీవి (75) ఈనెల 16 శనివారం నాడు హైద్రాబాద్‌లో మృతి చెందిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనితో జమ్మికుంటలో మంగళవారం ఈ వార్త దావనంగా వ్యాపించి, విషాధఛాయలు అలుముకున్నాయి. 1969లో జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామ భూస్వామి అన్నారెడ్డిని ఎదురించి, పోలీస్ స్టేషన్‌లలో కేసులపాలైన వ్యక్తి కర్నె చిరంజీవి. ఆ తర్వాత వావిలాల నుండి జమ్మికుంటకు వచ్చి [illegible] స్థిరపడ్డారు. జమ్మికుంట ఆదర్శ డిగ్రీ కళాశాల విద్యార్థి అయిన చిరంజీవి అప్పటి తెలుగు లెక్చరర్ డాక్టర్ ఎంవి తిరుపతయ్య ప్రభావంతో చిరంజీవి సాహిత్యం వైపు అడుగులు వేసారు. చిరంజీవి రాసిన వ్యాసాలకు రాష్ట్రస్థాయి గుర్తింపు వచ్చింది. కర్నె చిరంజీవి సాహితివేత్తలు నరేడ్ల శ్రీనివాస్‌తో స్నేహం ఏర్పడి న్యాయవాద విద్యను అభ్యసించి, హుజురాబాద్

మున్సబ్ మేజిస్ట్రేట్ కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టిస్ చేసారు. ఈనాడు దినపత్రిక హైద్రాబాద్ ఎడిషన్ ప్రారంభమైన 1978 కాలంలో కర్నె చిరంజీవి హుజురాబాద్ తాలూకాకు మొట్ట మొదటి ఈనాడు విలేకరిగా పనిచేసాడు. అనంతరం ఈనాడు పత్రిక నుండి వైదొలిగి, జమ్మికుంట కేంద్రంగా రచ్చబండ దినపత్రికను తన సంపాదికీయంలో చాలా సంవత్సరాలు నడిపించాడు. 1969 తెలంగాణ ఉద్యమంలో చిరంజీవి పోరాడిన పాత్ర కరీంనగర్ జిల్లాకే తలమానికంగా చెబుతారు. రచ్చబండ తెలుగు దినపత్రికంగా జమ్మికుంట కేంద్రంగా వెలువడి ఆనాడు రాష్ట్ర రాజకీయాలను ఎంతగానో ప్రభావితం చేసింది. ఎంతో మంది జర్నలిస్టులకు ఆది, పునాదిగా నిలిచిపోయింది. చిరంజీవి ఆకాల మృతి పట్ల సీనియర్ జర్నలిస్టు, సామాజికవాది ఆవునూరి సమ్మయ్య, వినియోగదారుల ఫోరం అధ్యక్షులు నోముల మహేందర్, సీనియర్ న్యాయవాదులు పివి రాఘవరెడ్డి, కంకణాల భగవాన్‌రెడ్డి, మైనార్టీ నాయకులు ఎంఏ హుస్సేన్‌లు ప్రగాఢ సంతాపం తెలిపారు. జర్నలిస్టు చిరంజీవికి భార్య, ఒక కొడుకు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. చిరంజీవి మృతి పట్ల జమ్మికుంటలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలు-సుఖ సంతోషాలతో ఉండాలి

## ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్




**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

శ్రీలోకమాత తల్లి పోచమ్మ తల్లి ఆశీస్సులతో జగిత్యాల జిల్లా ప్రజలు అందరూ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని, జగిత్యాల జిల్లా వేగంగా అభివృద్ధి చెందాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. శ్రీలోకమాత పోచమ్మ దేవాలయంను మంగళవారం సందర్శించిన అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ,ప్రభుత్వ విప్, ధర్మపురిఎమ్మెల్యే ఈ సందర్భంగా ఆలయ పూజారులు ప్రభుత్వ విప్‌ను పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం వేదమంత్రములతో ఆశీర్వదించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే, శ్రీలోకమాత పోచమ్మ తల్లి దయతో జగిత్యాల జిల్లా ప్రజలు అందరూ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని, జగిత్యాల జిల్లా వేగంగా అభివృద్ధి చెందాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య, రాష్ట్ర నాయకులు బండ శంకర్, వర్తక సంఘం అధ్యక్షులు కమటాల శ్రీనివాస్, ఆలయ కమిటీ అధ్యక్షులు గాజుల రాజేంధర్, కౌన్సిలర్ ములస్తం లలిత, మునీంధర్, ఆలయ నిర్వాహకులు మల్లికార్జున్, గంగాధర్, ఐలా చంద్రప్రకాష్, రేపల్లి హరికృష్ణ, గాజోజు రాజగోపాల్‌చారి, రాఘవచారి, నాగమల్ల మనోహర్, తుమ్మనపెల్లి సుగుణాకర్, ఆలయ పూజారి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నాయిబ్రాహ్మణ సంఘం కార్యవర్గానికి అభినందనలు

## ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలచే సన్మానం

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

నాయి బ్రాహ్మణ సంఘ నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు పెండెం మహేంధర్‌తో పాటు కార్యవర్గ సభ్యులను జగిత్యాల ఎమ్మెల్యే, పట్టభద్రుల ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎమ్మెల్సీలు అభినందించారు. మంగళవారం జగిత్యాలలోని ఇందిరాభవన్‌కు వెళ్లిన అధ్యక్షులు పెండం మహేంధర్, సంఘ సభ్యులు ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మహేంధర్, సంఘ సభ్యులను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలవగా నూతన కార్యవర్గాన్ని అభినందించారు. జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్‌ను మహేంధర్‌తోపాటు, సభ్యులు, సంఘం నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సేవా సంఘం జగిత్యాల నూతన కార్యవర్గం అధ్యక్షులు పెండ మహేంధర్, ఉపాధ్యాక్షులు మర్రిపల్లి గంగరాజం, ప్రధాన కార్యదర్శి రాచమల్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మరిపెల్లి సాగర్, కోశాధికారి రాచర్ల శ్రీనివాస్, ముఖ్య నాయకలు మానాల కిషన్, గంగిపెల్లి శంకర్, బ్యాండ్ రాచమల్ల బాలరాజు, కొదురుపాక నారాయణ, రాచర్ల విజయ్, పెండెం గంగారాం, పెండెం గంగాధర్, ఫ్రెష్ దరి, పెండెం గంగాధర్, గంగోత్రి గంగాధర్, లారీ పెండెం గంగారాం, దేవిశ్రీ, కొమురవెల్లి భూపతి, చిట్యాల కిష్టయ్య, ముడపల్లి అంజన్న, వెల్లుల్ల నాగేష్ తదితరులు ఉన్నారు.



# చెల్పూర్ చిన్నారికి.. పేరుపెట్టిన మాజీ సిఎం కేసిఆర్




**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు ఆకినపల్లి శిరీష-ప్రవీణ్ దంపతుల రెండోవ కుమార్తెకు మంగళవారం హైద్రాబాద్‌లోని ఒక కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, బిఆర్ఎస్ రాష్ట్ర నేత బిఎస్ ప్రవీణ్‌కుమార్‌లు శిరీష కుమార్తెకు కేసిఆర్ శ్రేయాపూలే అని నామకరణం చేసి, చిన్నారిని ఆశీర్వదించారు. సావిత్రి బాయి పూలే అంత గొప్ప సామాజిక, మహోన్నత నేతగా ఎదగాలని కేసిఆర్ ఆశీర్వదించారు. తెలంగాణ గడ్డపై పుట్టిన బిడ్డలు తెలంగాణ జాతికి రానున్న కాలంలో పేరు తెచ్చేవిధంగా విద్యాబుద్ధలు నేర్పించాలని, చిన్ననాటి నుండే ప్రశ్నించే తత్వాన్ని అలవరచాలని కేసిఆర్ శిరీష-ప్రవీణ్ దంపతులకు సూచించారు. హుజురాబాద్ బిడ్డకు తన చేతుల మీదుగా పేరుపెట్టడం ఆనందంగా కేసిఆర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్, పలువురు బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

# చల్లూరు లో ఇసుక ట్రాక్టర్ పట్టివేత.. కేసు నమోదు

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలంలోని చల్లూరు మానేరు వాగు నుండి మంగళవారం అదే గ్రామానికి చెందిన తీగల నాగరాజు తన ట్రాక్టర్ ద్వారా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తుండగా అటు వైపు గస్తీకి వెళ్ళిన పోలీసులకు అడ్డుపడగా అట్టి ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి డ్రైవర్ తో పాటు యజమాని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు. మండలంలో మానేరు వాగు నుండి అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# బెల్ట్ షాపు యజమాని పై కేసు నమోదు

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం శ్రీరాములపేట గ్రామానికి చెందిన మడికొండ రాజు ఎలాంటి అనుమతులు లేకుండా అధిక ధరలకు బ్రాండీ, విస్కీ, బీర్లు అమ్ముతుండడంతో అటు వైపు గస్తీ కి వెళ్ళిన పోలీసులకు కంటపడడంతో తనిఖీ చేయగా రెండువేలు విలువ గల మద్యం దొరకడంతో స్వాధీన పరుచుకుని షాప్ నిర్వాహకునికి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తోట తిరుపతి మంగళవారం తెలిపారు.

# బెల్టు షాపు నిర్వాహకులపై కేసు నమోదు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన బండారి రాజు తన కిరాణం షాప్‌లో బెల్ట్ షాప్ నడుపుతూ పట్టుబడగా అతని వద్ద రూ. 10వేల మద్యం పట్టుకుని కేసు నమోదు చేశారు. అదే విధంగా మెరుగు రమేష్ అనే వ్యక్తి ఆదర్శ కాలనీ జమ్మికుంటలో తన కిరాణ షాప్ లో బెల్ట్ షాప్ నిర్వహిస్తుండగా అతని వద్ద రూ. 3వేల విలువ గల మద్యం పట్టుకుని కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట సిఐ వరగంటి రవి తెలిపారు.

# ముస్తాబాద్‌లో బీభత్సం సృష్టించిన వడగళ్ల వాన



ముస్తాబాద్, ప్రభాతవార్త:

సోమవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు ముస్తాబాద్ మండలంలో వడగళ్ల వాన బీభత్సవం సృష్టించింది. గంట పాటు భారీగా ఈదురు గాలులు వీచాయి. ఆ వెంటనే భారీ ఉరుములు, మెరుపులతో కూడిన భారీ రాళ్ల వర్షం కురిసింది. భారీగా గాలులు వీయడంతో ముస్తాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో భారీ వృక్షాలు నెలకొరిగాయి. ముస్తాబాద్ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో గల టీ స్టాల్ పక్కన ఉన్న భారీ వృక్షం బలంగా వీచిన ఈదురు గాలులకు కూలిపోయింది. ఈ భారీ వృక్షం కూలిపోయే సమయంలో పక్కనే ఉన్న విద్యుత్ స్థంబంపై పడింది. దీంతో విద్యుత్ స్థంబం విరిగి ఆ టీ స్టాల్‌లో టీ తాగేందుకు వచ్చిన ముస్తాబాద్‌కు చెందిన ఎల్సాని ఎల్లయ్య (55) అనే రైతుపై పడటంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించే సమయంలో మృతి చెందాడు. అంతేగాకుండా భారీ వృక్షం, విద్యుత్ స్థంబం పక్కనే ఉన్న టీ స్టాల్‌పై పడటంతో ఆ టీ స్టాల్ పూర్తిగా ధ్వంసం అయ్యింది. అందులో ఉన్న నిర్వహకుడు రవికి స్వల్ప గాయాలు అయ్యాయి. భారీగా ఊరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కురిసిన భారీ వడగళ్ల వాన రైతన్నలకు కన్నీరును మిగిల్చింది. మరో 15 నుంచి 20 రోజుల్లో చేతికొస్తుందుకున్న పంట పూర్తిగా రాళ్ల వానకు ధ్వంసం అవ్వడంతో రైతులు పుట్టెడు దుఃఖంలో ఉన్నారు. అంతేగాకుండా మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న మామిడి తోటల్లో మామిడి పూత, మామిడి పిందెలు రాలిపోయాయి. కాగా, మంగళవారం నష్టపోయిన పంటలను కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి నాయకులు పరిశీలించారు. నష్టపోయిన పంటలకు గాను రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సహాయమందిస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కన్నమేని చక్రధర్ రెడ్డి, జడ్పిటిసి గుండం నర్సయ్య, మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి రైతులకు భరోసా ఇచ్చారు. మృతి చెందిన ఎల్సాని ఎల్లయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా నష్టపోయిన పంటలను కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ముస్తాబాద్ ఎంపిపి జనగామ శరత్ రావు, సీనియర్ నాయకులు కల్వకుంట్ల గోపాల్ రావు పరిశీలించి, నష్టపోయిన రైతులను పరామర్శించారు. వెంటనే ప్రభుత్వం నష్టపోయిన పంటలపై అంచనా వేయించి రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మృతుడు ఎల్సాని ఎల్లయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిబోయిన గోపి, మండల అధ్యక్షుడు మెరుగు అంజా గౌడ్, మండల కిసాన్ మోర్చ అధ్యక్షుడు వరి వెంకటేష్ నష్టపోయిన పంటలను పరిశీలించి, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కాగా భారీ వర్షాలతో విరిగిపోయిన విద్యుత్ స్థంబాలను, విద్యుత్ తీగలకు సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి యుద్ధప్రాతిపదికన మంగళవారం పనులు చేయించి, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

### భారీగా వీచిన ఈదురు గాలులు

### ఉరుములు, మెరుపులతో కూడిన భారీ రాళ్ల వర్షం

### కరెంట్ ఫోల్ విరిగి వ్యక్తిపై పడటంతో మృతి

### నెలకొరిగిన భారీ వృక్షాలు - భారీగా పంట నష్టం

### రైతుల కంట కన్నీరు - పరామర్శించిన నాయకులు





# పెద్దపల్లి వార్త



పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## స్టడీ మెటీరియల్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థులకు 1500 రూపాయల చొప్పున బుక్ ఫండ్ లేదా స్టడీ మెటీరియల్ అందించడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్కూల్ అసిస్టెంట్‌కు సంబంధించి గ్రాడ్యుయేషన్, బిఎడ్, టెట్, ఎస్జీటీలకు సంబంధించి ఇంటర్మీడియట్, డైట్, టెట్‌లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు, మరిన్ని వివరాలకు 040-24071178, 040-27077929 ఫోన్ నెంబర్‌లలో సంప్రదించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

రామగుండంట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పి.రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడ్డ కంకణాల సంపత్ రెడ్డిని మంగళవారం గోదావరిఖని సెకండ్ అడిషనల్ మెజిస్ట్రేట్ దుర్వ వెంకటేష్ ముందు హాజరు పరిచినట్లు తెలిపారు. కాగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడ్డ కంకణాల సంపత్ రెడ్డికి జడ్జి మూడు రోజుల జైలు శిక్ష విధించినట్లు రామగుండంట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పి.రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.

## ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి

**- ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు కొమ్ము అభిలాష్**



పెద్దపల్లి, ప్రభాతవార్త:

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు కొమ్ము అభిలాష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పెద్దపల్లి ఆర్యవైశ్య భవన్‌లో మంగళవారం జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో అభిలాష్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో పెద్దపల్లి నుంచి కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన అభ్యర్థి గెలుపు కోసం ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు పని చేయాలని కోరారు. విద్యార్థుల పక్షాన ఎల్లప్పుడూ పోరాడుతామని, రాజకీయాల్లోకి రావాలని ఆకాంక్షించే యువతకు కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘం వేదిక అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి భరత్ కుమార్, పెనుకొండ ప్రణయ్, ఈగ ప్రశాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఫిరంగి రాజు, బొంకూరి పవన్, ఎం.అనిల్‌కుమార్, జిల్లా కార్యదర్శి మాదాసి శ్రవణ్ రాజ్, పెద్దపల్లి, మంథని నియోజక వర్గాల అధ్యక్షులు కోదాది ప్రశాంత్ రాజ్, కక్కెర్ల సందీప్, మంథని, రామగిరి మండలాల అధ్యక్షులు శైలేందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సహుద్యోగి బుగ్గాజికి ఆత్మీయ సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

కర్ణాటక రాష్ట్రంలోని ఉడిపిలో ఈ నెల 9, 10న జరిగిన రెండవ సౌత్ ఇండియా మాస్టర్స్ అథ్లెటిక్స్ ఓపెన్ ఛాంపియన్ షిప్ జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్న కాంటెవాడ బుగ్గాజీ జాతీయ స్థాయి 5000 మీటర్ల రేస్ వాక్ పోటీలో 55 సంవత్సరాల విభాగంలో రెండవ స్థానంలో నిలిచి రజత పతకం పొందడమే కాకుండా, 5 కిలోమీటర్ల పరుగు పందెంలో నాల్గవ స్థానం, 1500 మీటర్ల పరుగు పందెంలో ఐదవ స్థానంలో నిలిచి ప్రశంసా పత్రాలు పొందారు. తిరిగి డ్యూటీలో జాయిన్ అవ్వగా, తోటి డిపార్ట్‌మెంట్ సహుద్యోగులు, కార్మిక నేతలు ఆయనను అభినందిస్తూ మంగళవారం శాలువా కప్పి, స్వీట్ తినిపించి ఆత్మీయంగా సన్మానించారు. కార్యక్రమంలో హెడ్ ఓవర్‌మెన్లు చంద్రశేఖర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కార్మిక యూనియన్ నాయకులు గడ్డం తిరుపతి యాదవ్, దుగ్యాల తిరుపతి రావు, సహుద్యోగులు కుంట సత్యం, సత్యరావు, విజయ్, వేణుగోపాల్, దారా రాజయ్య, శ్రీనివాస్, కుందారపు బాపు, భాస్కర్ రెడ్డి తదితరులున్నారు.



## ఆన్‌లైన్ సైబర్ నేరాలపై విద్యార్థులు జాగ్రత్తలు వహించాలి

**ఆన్‌లైన్ మోసాల ద్వారా డబ్బులు పోగొట్టుకుంటే 1930కి వెంటనే డయల్ చేయాలి**

**సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ జూపాక కృష్ణమూర్తి**




పెద్దపల్లి, ప్రభాతవార్త.

ఆన్‌లైన్ సైబర్ నేరాలపై విద్యార్థులు జాగ్రత్తలు వహించాలని సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ జూపాక కృష్ణమూర్తి సూచించారు. పెద్దపల్లి పట్టణంలోని స్థానిక గాయత్రి డిగ్రీ, పిజి కళాశాలలో మంగళవారం సైబర్ నేరాలపై రామగుండం సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ జూపాక కృష్ణమూర్తి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. సైబర్ నేరాలపై అనేక విషయాలు విద్యార్థులకు తెలియజేశారు. నేటి హైటెక్ యుగంలో సాంకేతిక రంగంలో పరుగులు పెడుతుందని, సాంకేతికత పెరిగినకొద్ది నేరాలు కూడా పెరుగుతున్నాయని, ముబైల్ ఉపయోగంతో ఆన్‌లైన్ మోసాలు రోజు రోజుకు దేశ వ్యాప్తంగా సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి బ్యాంక్ నుంచి మాట్లాడుతున్నామని, మీ యొక్క ఆధార్ అప్డేట్ ఆగిపోయిందని, అదేవిధంగా ఎటిఎం నెంబర్ బ్లాక్ అయిందని, అమాయక ప్రజలను మోసం చేస్తూ మెసేజ్లు పంపిస్తూ లింక్ చేయమని ఓటిపి నెంబర్లు చెప్పించుకొని దేశ వ్యాప్తంగా వందల కోట్ల రూపాయలు ట్రాన్సాక్షన్ అవుతున్నాయని తెలిపారు. విద్యార్థులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని మీ యొక్క తల్లిదండ్రులు, బంధువులకు సైబర్ మోసగాళ్ల భారీన పడకుండా ప్రతి ఒక్కరికి వీలైనంత వరకు అపరిచితుల నుంచి వచ్చిన లింకులను ఓపెన్ చేయకుండా ప్రతి ఒక్కరికి తెలియజేయాలని, అదేవిధంగా ఒక వేళ ఓటిపి నెంబర్ చెప్పి డబ్బులు పోగొట్టుకుంటే 1930కి వెంటనే డయల్ చేస్తే పోగొట్టుకున్న డబ్బులు హోల్డ్‌లో పెట్టి తిరిగి ఇప్పించేందుకు కృషి చేస్తామని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు అనేక ఆప్‌లు డౌన్‌లోడ్‌చేసుకోవడం వాటిలో మెసేజ్లు, ఫేస్‌బుక్, ట్విట్టర్ వాటిల్లో ఫొటోలు షేర్ చేయడం అపరిచితులతో మాట్లాడటం చేయకూడదని, సైబర్ నేరాల్లో ఫొటో మార్ఫింగ్ చేసి బ్లాక్మెయిల్ చేయడం జరుగుతుందని, జాగ్రత్తగా ఉండాలని, అదేవిధంగా బ్యాంకుల్లో డబ్బులు కూడా దోచుకోవడం జరుగుతుందని, తెలియని వారికి బ్యాంక్ అకౌంట్ నెంబర్ కానీ, ఆధార్ నెంబర్ కానీ, ముబైల్ నెంబర్ కానీ ఇవ్వకూడదని తెలియజేశారు. ఒకవేళ సైబర్ నేరగాళ్లు మన బ్యాంక్ అకౌంట్ హ్యాక్ చేసిన, మన ఫొటో మార్ఫింగ్ చేసిన మనం వెంటనే వెబ్‌సైట్ సైబర్ క్రైమ్.గౌట్.ఇన్ ద్వారా మన సమాచారం అప్లోడ్ చేయాలని, లేదా హెల్ప్ లైన్ 1930కి కాల్ చేసి సమస్యను తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జె.రవీందర్, లెక్చరర్స్ పాల్గొన్నారు.

## బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనకు సమష్టిగా పని చేయాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనకు సమష్టిగా పని చేయాలని ఆర్జీ 3 జిఎం ఎన్.సుధాకర్ రావు అన్నారు. సింగరేణి ఆర్జీ 3 ఏరియాలోని ఓసిపి 1లో మంగళవారం ప్రొడక్షన్ డేలో పాల్గొన్న ఆపరేటర్స్, ఉద్యోగులకు ఆర్జీ 3 జిఎం ఎన్.సుధాకర్ రావు భోజన ప్యాకెట్లను అందజేశారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాకృష్ణ, ఎఐటియుసి ప్రతినిధి డిటి.రావు, ఐఎన్‌టియుసి ప్రతినిధి జి.తిరుపతిలతోపాటు ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఉపాధికూలీల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్**



మానకొండూర్, ప్రభాతవార్త :

గ్రామీణ ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మానకొండూర్ మండలంలో శ్రీనివాస్‌నగర్ గ్రామంలో కొనసాగుతున్న ఉపాధిహామీ పనులను జిల్లా వ్యవసాయ సంఘం నాయకుడు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెక్కాడితేనే గాని డొక్కనిండని ఉపాధికూలీలకు 2, 3నెలలుగా కూలి డబ్బులు ప్రభుత్వం చెల్లించలేదన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను రోజురోజు పెంచుతున్నారని, నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, పెరిగిన ధరలతో వ్యవసాయ కూలీలు ఉపాధిహామీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పిల్లలకు ఫీజులు, హాస్పిటల్ చార్జీలు, కట్టుకోలేక, పూట గడవక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. పనిచేసేచోట త్రాగునీరు, నీడసౌకర్యం కల్పించాలని, గడ్డపారలు, తట్టలు, పనిముట్లు ఇవ్వాలని మెడికల్ కిట్టు అందుబాటులో ఉంచాలని శ్రమకు తగ్గ ఫలితం అందించాలని కోరారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కొంకటి శేఖర్



చొప్పదండి ప్రభాతవార్త:

బిఎస్పీ నియోజక వర్గ ఇంచార్జీ ఎమ్మెల్యే అభ్యర్థి కొంకటి శేఖర్ బిఎస్పిని వీడి బిఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా కొంకటి శేఖర్ మాట్లాడుతూ ఆర్ఎస్పీ గారి అడుగుజాడల్లోనే తాము నడుస్తామని అన్నారు. తెలంగాణ పున: నిర్మాణం కోసం పోరాడుతామని అన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలపురి మల్లేశం తల్లి మరణించడంతో ఆ కుటుంబ సభ్యులను చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం పరామర్శించారు. అధైర్యపడవద్దనిసూచించి ఆమే మృతిపట్ల ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా మృతుడు కుటుంబానికి ఐదువేల రూపాయల నగదుతోపాటు బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యాక్షురాలు మునిగాల విజయలక్ష్మి చందు, మాజీ ఎంపిపి గుర్రం భూంరెడ్డి, మాజీ సర్పంచ్ మునిగాల సుదీప్ష సుధాకర్ గౌడ్, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, నాయకులు మునిగాల రాజేందర్, మండల లక్ష్మయ్య, కొలపురి శ్రీకాంత్, నిజానపురం చందు, పెద్ది రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఎఫ్ఎస్‌లో కిశోర బాలికలకు ఆరోగ్య అవగాహన సదస్సు

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త

పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో సాధన ఆస్పత్రి ప్రముఖ వైద్యురాలు అనురాధజగదీశ్వర్ కిశోర బాలికలకు శారీరకంగా వచ్చే మార్పులు, ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తుమ్మనపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అమ్మాయిలు తగిన పోషకాలు కలిగిన ఆహారం తీసుకుంటూ వ్యక్తిగత పరిశుభ్రత పాఠించలన్నారు. విద్యార్థులకు అవగాహన కల్పించిన డాక్టర్ అనురాధను పాఠశాల పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిరికొండ గంగాధర్, తుమ్మనపల్లి మనోజ్‌కుమార్, తుమ్మనపల్లి చంద్రప్రకాశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సుదర్శన హోమం



రామడుగు ప్రభాతవార్త:

మండలంలోని వెదిర గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో 52వ వార్షికోత్సవ అధ్యాయన కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం శ్రీ సుదర్శన హోమ కార్యక్రమం వేద పండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా దేవాలయంలో ఆరాధన సహస్రనామార్చన ద్రావిడ వేద పారాయణం పూర్వ శరణాగతి పూర్ణాహుతి ద్రావిడ వేద శత్తుమర కార్యక్రమాలను జరిపించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ చెన్నమనేని రాజేందర్‌రావు, మాజీ ఎంపిపి వంచ సుదర్శన్ రెడ్డి, కమిటీ సభ్యులు దొడ్డ లచ్చిరెడ్డి, దొడ్డ సంపత్ రెడ్డి, నాగుల రాజశేఖర్, ఏరెడ్డి మునిరెడ్డి, గిరి శ్రీనివాస్ రెడ్డి, స్వామివారి కళ్యాణం, ఉత్సవ నిర్వాహకులు వంగళ వెంకటమ్మ, రాజగోపాల్‌రెడ్డి-భారతమ్మ, శ్రీనివాస్ రెడ్డి - శారద, వంచ రవీందర్ రెడ్డి-లక్ష్మి, బండ శ్రీనివాస్ రెడ్డి - పద్మ, చింతరెడ్డి అంజిరెడ్డి - లక్ష్మి, భార్గవిలతోపాటుగా భక్తులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ల యాజమానులతో సమావేశం



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో వాటర్ ప్లాంట్ల యాజమానులతో మంగళవారం మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాటర్ ప్లాంట్ యాజమాని తన వాటర్ ప్లాంట్‌లో పరిశుభ్రత పాటించాలని, పరిశుభ్రంగా ఉన్న వాటర్ బాటిల్స్ వాడాలన్నారు. ప్లాంట్ యందు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రజలకు సరఫరా చేసే నీటి టీడీఎస్ వాల్యూ ప్రతి రోజు చెక్ చేయాలన్నారు. ప్లాంట్ నిర్వాహకులు ఐఎస్ఐ లైసెన్స్ తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, వాటర్ ప్లాంట్ల యాజమానులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రాపాక రాజేశ్వర్ తండ్రి లింగయ్య, పచ్చునూర్‌లో నేలవేణి సదానందం తండ్రి నరసయ్య, పోచంపల్లి గ్రామాలలో గోపు శాంతమ్మ, కరుణాకర్‌రెడ్డి ఇటీవల వివిధ కారణాలతో పలువురు మృతిచెందారు. మంగళవారం మానకొండూర్ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బాధిత కుటుంబాలని పర్యామర్శించి సానుభూతి తెలిపారు. అలాగే పచ్చునూర్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న నేలవేణి ఎల్లమ్మను ఎమ్మెల్యే పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, మండల నాయకుడు ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, రామిడి తిరుమల్‌రెడ్డి, దేవయ్య, రామిడి తిరుపతి, ఎద్ల శ్రీధర్, బుర్ర శ్రీకాంత్‌గౌడ్, రామిడి శ్రీనివాస్‌రెడ్డి, బుర్ర శ్రీధర్‌గౌడ్, నసుమాల బాబురావు, తాళ్లపల్లి సంపత్, ఎద్ల భద్రయ్య, కనకం అశోక్, నిలవేణి కుమార్, దాసరపు స్వామి, రాపాక ఆంజనేయులు, రాజమల్లు తిరుపతి, ఎద్ల సతీష్, మండల నాయకులు పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

-ఏసిడిపిఓ ఎస్. సౌందర్య



చొప్పదండి ప్రభాతవార్త:

ప్రతి మహిళా తన ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని గంగాధర ప్రాజెక్టు ఐసిడిఎస్ ఏసిడిపిఓ ఎస్. సౌందర్య మండల వైద్యాధికారి డా. రాజేశ్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన ఆరోగ్య మేళాలో పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. గర్భంతో ఉన్న ప్రతి మహిళా ఆరోగ్యంపై శ్రద్ధ చూపి పౌష్టికాహారాన్ని తీసుకుంటేనే పండంటి బిడ్డను సొంతం చేసుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు పలువురు బాలింతలకు క్విజ్ పోటీని నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, ఆసుపత్రి సిహెచ్ఓ ప్రసాద్, సూపరిండెంట్ రేణుక, పలువురు అంగన్‌వాడి ఉపాధ్యాయులు గొలిపెల్లి లలిత, పిట్టల కోమల, మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల్లో ప్రగతి సాధించాం

- రూ.144 కోట్ల నిధులు తెచ్చాం - రూ.350 కోట్లతో 17వేల ఎకరాలకు ఎల్లంపల్లిలో మరో లిఫ్ట్ ఏర్పాటుకు ప్రభుత్వం సుముఖత
- రూ.50 కోట్లతో అభివృద్ధి ప్రారంభిస్తున్నాం - సింగరేణి సౌజన్యంతో నిరుద్యోగులకు స్కిల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్
- గడిచిన పది సంవత్సరాల్లో 1700 కోట్ల నిధులు నుంచి తరలిపోయాయి
- రాజీవ్ హైవేపై హెచ్‌కెఆర్ సంస్థలో సర్వీస్ రోడ్ల నిర్మాణం చేయిస్తా
- విలేకరుల సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ వెల్లడి



**గోదావరిఖని, ప్రభాతవార్త.**

గడిచిన వంద రోజుల పరిపాలన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా అమితమైన అభివృద్ధి సాధిస్తే రామగుండం కూడా వందల కోట్ల రూపాయలు సాధించి అగ్ర స్థానంలో నిలిచిందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ వెల్లడించారు. వంద రోజుల అభివృద్ధి, సంక్షేమం, పరిపాలనపై అంశాలను ప్రస్తావిస్తూ ఆయన మంగళవారం సాయంత్రం గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అప్పుల కుప్పగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేశాక సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని, ముఖ్యంగా ఈ వంద రోజుల్లో రికార్డు స్థాయిలో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు ఆరు గ్యారెంటీ పథకాలను అమలు పరిచి వంద రోజుల్లో ఇది ప్రజా పాలన అని నిరూపించిందని ఆయన పేర్కొన్నారు. రామగుండం అభివృద్ధి కోసం టియుఎఫ్ఐడిసి ద్వారా వంద కోట్లు, డిఎంఎఫ్‌టి, ఇజిఎస్ ద్వారా 34 కోట్లు ముఖ్యమంత్రి స్పెషల్ గ్రాంట్స్ నుంచి పది కోట్లు, సిఎస్ఆర్ నుంచి 2 కోట్లు మొత్తం 146 కోట్ల నిధులు తెచ్చి రామగుండం పట్టణ అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించి ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. వీటితోపాటు 350 కోట్ల వ్యయంతో ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి మరో లిఫ్ట్ ద్వారా 17వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు రూపకల్పన చేసినట్లు ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ వివరించారు. ఈ లిఫ్ట్ నిర్మాణం వల్ల రామగుండం నియోజక వర్గంలోని పాలకుర్తి, తక్కళ్లపల్లి, కొత్తపల్లి, రాణాపూర్, కమాన్‌పూర్, సబ్బితం, బ్రహ్మణపల్లి, కుక్కలగుడూర్, ఎక్లాస్‌పూర్ తదితర గ్రామాల్లోని 17వేల ఎకరాలకు సాగునీరు అంది, వేలాది మంది రైతు కుటుంబాలు పచ్చ బడుతాయని ఆయన తెలిపారు. నిరుద్యోగ యువకులకు వందలాది మంది ఉపాధి పొందే విధంగా స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. తిలక్ నగర్ ఏరియాలోని పాత సింగరేణి స్కూల్ ఆవరణలో ఈ మేరకు అన్ని ఏర్పాట్లు, భవన నిర్మాణ మరమ్మత్తులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. అలాగే రామగుండంలో మరో 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని బి పవర్ హౌస్ కేంద్రం స్థానంలో పునర్నిర్మించేందుకు దాదాపు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించారని తెలిపారు. రామగుండం నియోజక వర్గానికి ఈ ప్రత్యేక నిధులు కోట్లాది రూపాయల నిధుల మంజూరికి జిల్లా మంత్రి, సీనియర్ నాయకులు శ్రీధర్‌బాబు సహకారంతో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనల మేరకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అంగీకరించి ఎప్పటికప్పుడు నిధులు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం లక్ష్మి నగర్ ఏరియాలో 50 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు ప్రారంభించామని ఆయన తెలిపారు. రోడ్ల వెడల్పు కార్యక్రమంలో భాగంగా ఎవరికీ ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రతి ఒక్కరికి మేలు జరిగేలాగా కాంగ్రెస్ పార్టీ పెద్దలు, పట్టణ పుర ప్రముఖులు అందరి సలహాల మేరకు ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా ప్రతి ఒక్కరి లాభం జరిగే దిశగా ఆలోచిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే గత రెండు పర్యాయాలుగా ఇద్దరు ఎమ్మెల్యేలు మారితే ఇద్దరు ఎమ్మెల్యే కూడా డబుల్ బెడ్ రూం నిర్మాణం కోసం 600 యూనిట్లు నిర్మించి ఇద్దరు కూడా లబ్ధిదారులను డ్రా పద్ధతిలో ఎంపిక చేశారని, ఒకరు చేసింది మరొకరు కాకుండా డ్రాలతోనే వారి కాలపరిమితి ముగిసిందని ఆయన తెలిపారు. తాను మాత్రం గత ఎమ్మెల్యేలు తీసిన డ్రా ప్రకారమే అర్హులను గుర్తించి వారికి ఈ డబుల్ బెడ్ రూంలు కేటాయిస్తామని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా వచ్చి మరోసారి డ్రా తీసి అమాయక పేద ప్రజలను మనోవేదనకు గురి చేయనని, అర్హత గల లబ్ధిదారులందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయిస్తామని అన్నారు. అలాగే రాజీవ్ హైవే బసంతనగర్ టోల్ గేట్ నుంచి గోదావరి బ్రిడ్జీ వరకు సర్వీస్ రోడ్లను పూర్తి స్థాయిలో హెచ్‌కెఆర్ సంస్థతో రోడ్డు నిర్మాణ పనులు చేపడుతామని తెలిపారు. సర్వీస్ రోడ్లు లేని కారణంగా కొంతమంది ఆక్రమణలకు పాల్పడ్డారని, అలాంటి ఎవరినైనా ఉపేక్షించకుండా తప్పకుండా సర్వీస్ రోడ్లు నిర్మించి తీరుతానని ఆయన తెలిపారు. అలాగే ఎన్టీపీసీలో తెలంగాణ పవర్ స్టేషన్‌లలో మరో 800 యూనిట్ల, మెగవాట్ల పవర్ స్టేషన్ మొత్తం రామగుండం కేంద్రంగా తెలంగాణ పవర్ స్టేషన్ నుంచి 2400 ప్లస్, రామగుండం బి పవర్ హౌస్ నుంచి 800 మెగవాట్ల మొత్తం 3200 మెగవాట్ల యూనిట్ల విద్యుత్ సామర్థ్యం గల పవర్‌హౌస్‌లు రానున్న కాలంలో నిర్మించి చూపిస్తానని ఆయన తెలిపారు. ప్రజాహితంతో చేస్తున్న ఈ అభివృద్ధికి ప్రజలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాజకీయాలకు అతీతంగా పట్టణాభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతల రాజేష్, మహంకాళి స్వామి, పాతపల్లి ఎల్లయ్య, కాల్వ లింగస్వామి, తిప్పారపు శ్రీనివాస్, యుగేంధర్, ముస్తాఫా, గట్ల రమేష్ తదితరులున్నారు. కాగా ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన 40 మంది ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

వేములవాడ వార్త

**వేములవాడ, కోనారావుపేట, చందుర్తి, రుద్రంగి, బోయినపల్లి, వేములవాడ రూరల్**

## రామగుండం కాంగ్రెస్‌లో జోరు... బిఆర్ఎస్‌లో బేజారు

బిఆర్ఎస్‌కు చెందిన 40 మంది ముఖ్య నాయకులు కాంగ్రెస్ చేరిక
పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్
ఈ దెబ్బతో బిఆర్ఎస్ ఖాళీ అయినట్లు ప్రచారం



**గోదావరిఖని, ప్రభాతవార్త:**

రాష్ట్ర శాసన సభ ఎన్నికలు జరిగిన అనంతరం రామగుండంలో అనేక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి ఎంఎస్.రాజ్‌ఠాకూర్ కాంగ్రెస్ పార్టీ నుంచి దాదాపు 60వేల మెజారిటీతో ఘన విజయం సాధించిన దరిమిలా దారులన్ని కాంగ్రెస్ పార్టీ వైపే చూస్తున్నాయి. ఇటీవల కాలంలోనే మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్‌తోపాటు 20 మంది కార్పొరేటర్లు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ షాక్ నుంచి కోలుకోక ముందే రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్‌కు మరో దెబ్బ తగిలింది. మంగళవారం నాడు దాదాపు 40 మంది ముఖ్య నాయకులు ఎమ్మెల్యే క్యాంప్‌కార్యాలయంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దీంతో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతంలో బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అయినట్లుగా పలువురు చెప్పుకుంటున్నారు. దెబ్బ మీద దెబ్బ, షాక్ మీద షాక్ తగిలి ఈ దెబ్బతో బిఆర్ఎస్ ఖాళీ అయినట్లు ప్రచారం. ఈ సందర్భంగా రాజ్‌ఠాకూర్‌మాట్లాడుతూ రామగుండం అభివృద్ధే తన లక్ష్యంగా ఒక ప్రణాళిక ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. తన ఈ ప్రయాణంకు రామగుండం మేయర్‌తోపాటు ఈ ప్రాంతంలోని కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు తనతో సహకరించేందుకు, తమ పార్టీలో కలవడానికి వచ్చిన అందరికీ ఘన స్వాగతం పలికారు. ఎవరు వచ్చిన కానీ పార్టీ ఆహ్వానిస్తుందని, అక్కున చేర్చుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. రామగుండం, గోదావరిఖని ప్రాంతాన్నిమరోసారి మోడల్ మాంచెస్టర్‌గా తీర్చిదిద్దుతానని ఆయన తెలిపారు. అభివృద్ధే ధ్యేయంగా ముందుకు నడుస్తున్న తనకు యువ నాయకులందరూ వచ్చి సహకరించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తున్నారు. అందరి సహకారం ఉంటేనే పట్టణం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ నాయకులు మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో అన్ని విధాల సహకరిస్తూ నిధులు ప్రత్యేకంగా మంజూరు చేస్తున్నారని తెలిపారు. ఈ అభివృద్ధి పనుల్లో ప్రజలు ముఖ్యంగాఅన్ని రాజకీయ పార్టీలకు చెందిన యువకులు తనతో కలిసి రావడాన్ని ఆయన ఆహ్వానించారు.

**అభివృద్ధి చూసే వచ్చాం...- కో ఆప్షన్ మెంబర్ చెరుకు బుచ్చిరెడ్డి**

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఎంఎస్.రాజ్‌ఠాకూర్ నాయకత్వంలో రామగుండం మున్సిపల్ ఏరియా అభివృద్ధి చెందుతున్న తీరును చూసి తాము కూడా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లురామగుండం మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు, సీనియర్ నాయకుడు చెరుకు బుచ్చిరెడ్డి తెలిపారు. ఆయనతోపాటు సుమారు 40 మంది పార్టీలో వివిధ బాధ్యతలు కలిగిన నాయకులు కాంగ్రెస్ పార్టీలోచేరారు. చేరిన వారిలో మొహిద్ సన్ని, కాంపల్లి సతీష్, బెల్లంకొండ రవీందర్ రావు, గుంపుల ఓదెలు, హమీద్, కొలిపాక వీరాస్వామి, కుల్ల వెంకటేశ్వర్లు, బిక్కినేని నర్సింగ రావు, మహంకాళి అంజయ్య, దాసరి ఎల్లయ్య, యుగేందర్, పొగాకుల కొంరయ్య, కె.రాజయ్యతోపాటు పలువురున్నారు. వీరందరూ కూడా బిఆర్ఎస్‌లో బాధ్యతలు కలిగిన నాయకులు కావడం గమనార్హం. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొంతల రాజేష్, మహంకాళి స్వామి, కాల్వ లింగస్వామి, పాతపల్లి ఎల్లయ్యతోపాటు మారంగుల రమేష్, దాముక పవన్ కుమార్ తదితరులున్నారు.

## బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన్ బండపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి

### ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు



**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ఈ నెల 20వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఆరు రోజుల పాటు జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలకు స్వామివారు ముస్తాబయ్యారు. ప్రతి సంవత్సరం ఆలయంలో స్వామివారికి వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నెల 20వ తేదీన సాయంత్రం బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభం కానున్నాయి. 20న సాయంత్రం 6గంటల నుంచి 8గంటల వరకు అధ్యయన ఉత్సవం, తళ్లక్కం, చందన గోష్టి, తీర్థ ప్రసాద వితరణ, 21న స్వామివారి ఆరాధన, సేవా కాలం, అధ్యయన ఉత్సవం, తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం నమ్మాళ్వార్ల పరమపదోత్సవం, అధ్యయన ఉత్సవ సమాప్తి, తీర్థ ప్రసాద వితరణ, 22న ఉదయం స్వామివారి ఆరాధన సేవా కాలం, విశ్వక్షేనారాధన, వాసుదేవ పుణ్యాహవచనం, ఆలయ ప్రోక్షణ, మృత్సంగ్రహణము, అంకురారోపణము, గరుడ ధ్వజారోహణము, యాగ శాల ప్రవేశము, చతుస్థానార్చన, అగ్నిప్రతిష్ట పుర్ణాహుతి, సాయంత్రం సకల దేవతాహవనము, భేరీతాడనము, చతుస్థానార్చన, హవనము, 23న ఉదయం స్వామి వారి ఆరాధన సేవా కాలం, శ్రీ వారి కల్యాణ మహోత్సవం, సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణం, చతుస్థానార్చన హోమం, తీర్థ ప్రసాద వితరణ, 24న సుప్రభాత సేవ, ఆరాధన, తీర్థ ప్రసాద గోష్టి, సుదర్శన నారసింహ హనవము, పుర్ణాహుతి, సాయంత్రం వసంతోత్సవం, చతుస్థానార్చాన హోమం, 25న సుప్రభాత సేవ ఆరాధన, చతుస్థానార్చన, రథ హోమం, రథ బలిహరణ, రథోత్సవం, చక్రస్నానము, ద్వాదశరోధన, సప్తారోహణము, డోలోత్సవం, పుష్పయాగము, మహపూర్ణాహుతి, సకల దేవత ఉత్వాసన శిఖర దర్శనం, సాయంత్రం గ్రామ బలి నిర్వహించడం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంతాచార్యులు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం లక్ష్మారెడ్డి తెలిపారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయాన్ని విద్యుత్ దీపాలు, రంగులతో ముస్తాబు చేశారు. బ్రహ్మోత్సవాల కార్యక్రమాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని అర్చకులు శ్రీకాంతాచార్యులు తెలిపారు.

## శ్రీ చైతన్య ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఆఫీస్ ఆటోమేషన్ కంప్యూటర్ కోర్సులోల అడ్మిషన్లు

### మార్చి 30 వరకు దరఖాస్తులు

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

2023-24 విద్యా సంవత్సరానికి గాను ఆఫీస్ ఆటోమేషన్ ఆరు నెలల కంప్యూటర్ కోర్సులో అడ్మిషన్ కోసం నోటిఫికేషన్ విడుదలయ్యింది. జిల్లా కేంద్రంలోని రంగంపల్లి వద్ద గల శ్రీ చైతన్య ఒకేషనల్ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల చైర్మన్ సొల్లూరి మల్లేశం తెలిపారు. బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, ట్రైనింగ్ శాఖ అడ్మిషన్ నోటిపికేషన్ విడుదల చేసిందని ఆయన తెలిపారు. పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, 60 సీట్లలలో ప్రభుత్వ నిబంధనల మేరకు రిజర్వేషన్ ప్రకారం విద్యార్థులకు సీట్లు కేటాయించబడుతాయని వివరించారు. ఈ కోర్సు పూర్తి చేసిన వారికి పోస్టల్, సింగరేణి, టిఎస్‌పిఎస్‌సి, విద్యుత్, ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేట్ సంస్థలలో జూనియర్ అసిస్టెంట్, గ్రూప్ 3, 4 ఉద్యోగాలకు అర్హత ఉంటుందని అన్నారు. డిగ్రీలో కంప్యూటర్ సబ్జెక్ట్ లేని వారికి ఆఫీస్ ఆటోమేషన్ కోర్సు చేయటం వలన డిగ్రీ విద్యార్థులతో సమానంగా ఉద్యోగాలలో అవకాశం పొందవచ్చని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు ప్రమోషన్స్ పొందడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. మార్చి 30లోగా దరఖాస్తులకు ఆఖరి గడువని స్పష్టం చేశారు. మిగతా వివరాలకు 7013974928, 9440642832 సెల్ నెంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

మంథని వార్త
మంథని, మంథని ముత్తారం, కమాన్‌పూర్, రామగిరి

## మంథని మండలంలో విషజ్వరాల బారిన పడుతున్న ప్రజలు

### అందుబాటులో లేని ఎఎన్ఎంలు, వైద్యసిబ్బంది



మంథని రూరల్ – ప్రభాతవార్త

మంథని మండలంలోని లక్కేపూర్, తోటగోపయ్యపల్లి, గంగాపురి, కాకర్లపల్లి తదితర గ్రామాల ప్రజలు విషజ్వరాల బారిన పడి అనేక ఇబ్బందులు పడుతున్నను గ్రామాల్లో వైద్యసిబ్బంది అందుబాటులో లేకపోవటంతో ప్రజలు ప్రైవేట్ వైద్యులను ఆశ్రయించాల్సి వస్తుంది. ఆయా గ్రామాల ప్రజలు విషజ్వరాల బారిన పడగా వారికి గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన ఎఎన్ఎంలు, వైద్యసిబ్బంది గ్రామాల్లో వెళ్లకపోవటంతో విషజ్వరాల బారినపడ్డ వారు స్తానికంగా ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తుంది. దీనితో వారు వైద్య ఖర్చుల కోసం వేలల్లో ఖర్చుచేయాల్సి వస్తు ంది. ఇప్పటికైన వైద్య అధికారులుస్పందించి విషజ్వరాలు సోకిన గ్రామాల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయటంతో పాటు గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక బంగ్లాస్ ఏరియా ఇల్లందు క్లబ్‌లో వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్జీ 1 ఏరియా లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు చింతల లక్ష్మి శ్రీనివాస్ హాజరై కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రి డాక్టర్స్ రామలక్ష్మి, ఇందిరలను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లేడీస్ క్లబ్ సెక్రటరీ చిలుక లక్ష్మి, సభ్యులు రమ, తార, కవిత, కల్యాణి, హేమలత, శ్రీవాణి, ఇతర ఏరియాల జిఎంల సతీమణులు మాలతి, పద్మ, ప్రియదర్శిని తదితరులున్నారు.



## ఇకనైన మంథని ప్రజల సమస్యలు తీరేనా ?

### కొత్త మున్సిపల్ చైర్‌పర్సన్‌పై ఆశలు పెట్టుకున్న మంథని ప్రజలు



మంథని – ప్రభాతవార్త

మంథని మున్సిపాలిటిలో గతకొంత కాంల నుండి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల కొత్త చైర్‌పర్సన్ రావటంతో తీరుతాయని ప్రజలు ఆశతో ఉన్నారు. మంథని మున్సిపల్ అభివృద్ది పనులు విషయం పక్కన పెడితే పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ఒకటైన కోతుల బెడద వాటి నివారణపైన కొత్త చైర్‌పర్సన్ పెంద్రు రమ సురేష్‌రెడ్డి తీసుకునే చర్యలపైన అదేవిధంగా దొమల బెడద నివారణపైన చైర్‌పర్సన్ తీసుకునే చర్యల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. వీటితో పాటు మంథని పట్టణ శివారులో ఉన్న మాతాశిశు ఆసుపత్రి ఎదురుగా ఉన్న డంప్‌యార్డు ద్వార వచ్చే దుర్వాసన, పొగతోఆసుపత్రిలోని చిన్నారులు, గర్భిణీలు, బాలింతరు ఎంతో ఇబ్బందులు ఎదురొ ్కంటున్నారని వీటిపైన కూడ దృషి ్టసారించాల్సిన అవసం ఉంది. మంథని కూరగాయల మార్కెట్ అసౌకర్యంగా ఉండటంతో పాటు ఇరుకుగా ఉండి వాహనాలు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఇక్కడ వెజ్,నాన్‌వెజ్ మార్కెట్లను మరింత అభివృద్ది చేసి వాహనాల రాకపోకలకు విశాలంగా రోడ్డు ఉండేవిధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు. పట్టణంలో చాలా చోట్ల డ్రైనేజీ వ్యవవ్థ అస్థవ్యస్తంగా మారటంతో పలు ప్రాంతాల్లో దుర్వాసన వెదజల్లుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి ప్రాంతాల్లో డ్రైనేజీలను మెరుగు పర్చటంతో పాటు కొని ్న చోట్ల సెంట్రల్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. మంథని పట్టణంలోని గాంధీ చౌక్ నుండి అంబేడ్కర్ చౌక్‌వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టంను ఏర్పాటు సుందరంగా తీర్చిదిద్దాలని, చౌరస్తాలో వాహానాల పార్కింగ్ ఇష్టారీతిలోకాకుండా అనువైన ప్రాంతంలో పార్కింగ్‌కు మున్సిపాలిటి పరంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతన్నారు. అదేవిదంగా గోదావరితీరాన్ని సుందర ంగా తీర్చిద్ది అహ్లాదకర వాతావర్ణం కల్పించే విధంగా చూడాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు. మిషన్ భగీరత ద్వార నల్లా నీరు పట్టణంలోని అన్ని ప్రాంతాల వారికి సరిపడే విధంగా వచ్చేట్లు చూడాలని కొన్ని ప్రాంతాల్లో ఇంకా పాతపైపులైన్ ఉండటంతో వారికి పూర్తిస్థాయిలో నల్లానీరురావటం లేదు. దీని విషయంలో కూడ మున్సిపల్ చైర్‌పర్సన్ దృష్టిసారించాల్సి ఉంటుందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## సంజీవ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి.సంజీవ రెడ్డిని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల కాలంలో ఇచ్చిన కార్పొరేషన్ పదవులలో జనక్ ప్రసాద్‌కు తెలంగాణ రాష్ట్ర మినిమం వేజేస్ అడ్వైజరీ బోర్డు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించడంలో సహక రించినందుకు హైదరాబాద్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు జాతీయ కార్యదర్శి ఆర్‌డి చంద్రశేఖ ర్, ఐఎన్‌టియుసి సెంట్రల్‌క్యాపెయినింగ్ ఇన్‌ఛార్జి వికాస్ కుమార్ యాదవ్‌ఉన్నారు.



## పెద్దపల్లి ఎంపీ టికెట్ గడ్డం వంశీకృష్ణకు కేటాయించాలి

### మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పాఠకుల మహేష్

**జూలపల్లి,ప్రభాతవార్త :** జూలపల్లి మండల కేంద్రంలో మంగళవారం రోజున పాఠకుల మహేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యువ నాయకులు గడ్డం వంశీకృష్ణకు పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ టిక్కెట్ కాంగ్రెస్ పార్టీ ఇవ్వాలని మాల మహానాడు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పాటకుల మహేష్,రాష్ట్ర నాయకులు మాదాసి విజయ్,ఆనంద్‌కుమార్ పేర్కొనడం జరిగింది. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం కాకా వెంకటస్వామి ఆయాంలో ఎంతో అభివృద్ధి జరిగింది. కాక కుటుంబ విశాఖ ట్రస్ట్ ద్వారా ఎన్నో ప్రజాహిత సేవా కార్యక్రమాలు చేశారు. త్రాగునీరు కోసం బోర్ వెల్స్,పాఠశాల విద్యార్థులకు బెంచీలు చిరు వ్యాపారులకు సోలార్‌తో కూడిన తోపుడు బండ్లు అనేక సేవా కార్యక్రమాలు ట్రస్టు ద్వారా కాకా కుటుంబ సభ్యులు నిరంతరం చేస్తున్నారు. ఇలాంటి ప్రజా నాయకులకు కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ ఇచ్చి అభ్యర్థిగా బరిలో నిలపాలని మాల మహానాడు రాష్ట్ర నాయకులుగా కోరడం జరిగింది. వారికి మా యొక్క పూర్తి సహకారం అందించి అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి మా వంతు కృషి చేస్తామని ఈ ప్రకటనలో కోరడం జరిగింది.



## 21న రేణుక ఎల్లమ్మ దేవాలయ వార్షికోత్సవం

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయ వార్షికోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు గీత కార్మిక సంఘం అధ్యక్షులు యాగండ్ల సుమన్ గౌడ్, ఉపాధ్యక్షులు పొన్నం పరుశురాం గౌడ్ తో పాటు గీత కార్మిక సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 21 న గురువారం ఉదయం 5.30 నుంచి 6.45 వరకు శ్రీ అమ్మవారిని పంచామృత అభిషేకం, వస్త్ర అలంకరణ హారతి అనంతరం ఉదయం 8 గంటలకు మార్కండేయ గుడి నుండి ఎల్లమ్మ గుడి వరకు శోభాయాత్ర మంగళహారతులతో వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కుంకుమ పూజ, పట్నాలు, బోనాలు, మంగళహారతి, మంత్రపుష్పం, మహా నైవేద్యం, తీర్ధ ప్రసాద వితరణ మహా అన్నదానం కార్యక్రమంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## తక్కలపల్లిలో పోషణ మాసోత్సవం

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల తక్కలపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్ర పరిధిలోని చిన్నారులు, వారి తల్లులకు సంపూర్ణ ఆరోగ్యంగా తీసుకోవాల్సిన పోషక విలువల పైన ఆహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ కటకం రజిత తో పాటు పలువురు ఆయాలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షునిగా దేవస్వామి



చందుర్తి, ప్రభాతవార్త:

చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా రామన్నపేట గ్రామానికి చెందిన వేల్పుల దేవస్వామిని నియమిస్తూ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకునూరి బాల రాజు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా దేవస్వామి మాట్లాడుతూ నాపైన ఎంతో నమ్మకం ఉంచి ఎస్సీ సెల్ అధ్యక్షునిగా అవకాశం కల్పించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జడ్పిటిసి నాగం కుమార్, మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తానన్నారు. ఈ సందర్భంగా దేవస్వామిని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి గొట్ట ప్రభాకర్, ఎంపిటిసి మ్యాకల గణేష్, యువ నాయకులు లింగంపల్లి అజయ్, పులి సత్యం గౌడ్, ధర్మపురి శ్రీనివాస్, దారం చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో పోషణ అభియాన్ వారోత్సవాలు

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం ర్యాకేల్‌దేవ్‌పల్లి అంగన్వాడి కేంద్రంలో మంగళవారం అంగన్వాడీ కార్యకర్త ఓదేశ్వరి పోషణ అభియాన్ వారోత్సవాలను నిర్వహించారు. గర్భిణీలకు బాలింతలు పోషకాహారం తీసుకోవడం వల్ల లాభాలపై వివరించారు. పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. గర్భిణీలకు బాలింతలకు పోషకాహారం పాలు,గుడ్లు,పప్పులు అందిస్తున్నారని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గర్భిణీలు బాలింతలు ఆకుకూరలు, పాలు, గుడ్లు, పప్పులు తీసుకోవడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని పోషణ అభియాన్ వారోత్సవాల్లో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆశాలు గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు,ఎఎన్ఎం అమృతలు పాల్గొన్నారు.



# మాట ఇస్తే తప్పనితనం,నిత్యం ప్రజలతోనే

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నూతనకల్,19మార్చి,ప్రభాతవార్త:

ఎక్కడైనా ఎవరైనా సమస్యల్లో ఉంటే కులమతాలకు అతీతంగా వెంటనే సాయం చేసే గుణమన్న వ్యక్తి ఆర్అండ్బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి.తాజాగా సూర్యాపేట జిల్లాలోని ఓ కటుంబానికి ఆర్థిక సహాయం అదించారు కోమటిరెడ్డి. సూర్యాటపేట జిల్లాలోని తిరుమలగిరి మండలానికి చెందిన పాలకుర్తి వెంకన్న గౌడ్ తన వృత్తిలో భాగంగా ఈ నెల 17న తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి మృతి చెందాడు.అతనికి భార్య,ఒక కూతురు ఉన్నారు.మృతుడికి ఎటువంటి ఆర్థికంగా ఆధారం లేదు,కుల వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాడు.ప్రమాదవశాత్తు అతడు మృతి చెందడంతో వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులతో జీవనం కష్టంగా మారింది.ఈ తరుణంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి ఆర్థిక సహాయంగా లక్ష రూపాయలను మంగళవారం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలకుర్తి



రాజయ్య, తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్రెడ్డి, తిరుమలగిరి వర్కింగ్ ప్రెసిడెంట్ ధరవతు జమ్మిలాల్ నాయక్లచే అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు పేరాల వీరేష్, గుండెపురి గ్రామ బొడ్డు బాలకృష్ణ, తిరుమలగిరి మండల యూత్ అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు బలిక రమేష్, సేవాదళ్ అధ్యక్షులు కోనేటి మహేష్, కొమ్ము సోమన్న,పరశరం ,పి.శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలు అందరి బాధ్యత

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదగిరిగుట్ట మండలం చోల్లేరు గ్రామంలో అజీవా రైతు ఉత్పత్తిదారుల మహిళా సంఘ సభ్యులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ప్రొఫెసర్ జయశంకర్ కృవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త ప్రొఫెసర్ మధుబాబు, వారి బృందం నాబార్డు తెలంగాణ వారు సౌజన్యంతో 10 రైతు ఉత్పత్తిదారుల సంఘాల్లోని 500 మంది రైతులకు మేలైన యాజమాన్య పద్ధతులు, భూసార పరీక్షల ఆవశ్యకత, భూసార సంరక్షణ, రైతు ఉత్పత్తిదారుల సంఘాలను మార్కెట్లో అనుసంధానం వంటి అనేక అంశాల్లో శిక్షన ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా అజీవ రైతు ఉత్పత్తిదారుల సంఘానికి శిక్షణా కార్యక్రమంలో అనేక అంశాలపై శిక్షణ ఇచ్చారు. అంతే కాకుండా రైతు మహిళలకు భూసార పరీక్షలు చేయు విధానాన్ని యంత్రం ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మధుబాబు, సంఘాల బలోపేతం, వ్యవసాయ మెలుకువలు, పెట్టుబడి తగ్గించి అధికా లాభాలు రావడానికి కావలసిన యాజమాన్య పద్ధతులు వివరించారు. ఈ సందర్భంగా కేవలం 40 నిమిషాల సమయంలోనే ప్రధాన పోషకాలతో పాటు 11 సూక్ష్మ ధాతుకుల లభ్యతను పరీక్షించే భూసార యంత్రాన్ని నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి వినయ్ కుమార్ ఆవిష్కరించి ఆజీవా ఎఫ్పిఓకు అందజేశారు. ఈ సందర్భంగా వినయ్కుమార్



మాట్లాడుతూ.. సంఘాల అభివృద్ధికి నాబార్డ్ అనేక కేయక్రమాలు అమలు చేస్తుందని తెలియజేశారు. ఇందులో పాలవుత్పత్తి, పాల ఉత్పత్తుల తయారీకి కావలసిన కార్యక్రమాలు రూపొందించామన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతు ముంగిటకు వచ్చి అమలు చేసే ఈ కార్యక్రమాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఐఆర్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ మంగళ్దీప్ టూటీ వివిధ వరీ రకాలు, వాటి విశిషతలు, పంటల అధిక దిగుబడికి మెళుకువలు మొదలైన అంశాలను వివరించారు. కూరగాయల సాగులో మెళుకువలు, రకాలు, యాజమాన్య పద్ధతలుపై డాక్టర్ చైతన్య వివరించారు. రైతు మహిళా సభ్యుల సందేహాలకు సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమం పీస్ సంస్థ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ నిమ్మయ్య, అజీవ డైరెక్టర్లు అరుణ, స్వరూప, మౌనిక, అనురాధ, 60 మంది మహిళా రైతులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వంలో ఆర్టిఏ చట్టం నిర్వీర్యం, వర్రె వెంకటేశ్వర్లు

ఆలేరు ప్రభాతవార్త:

గత ప్రభుత్వంలో ఆర్టిఐ చట్టం నిర్వీర్యం అయ్యిందని, దాని ప్రక్షాళనకకు కట్టుబడి మా ప్రభుత్వం పని చేస్తుందని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమీషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. ఆలేరు పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న కే.వీ.ఆర్ ఫంక్షన్ హాల్లో సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర కార్యదర్శి, ప్రేమ సేవా సదనం డైరెక్టర్ హమమ్మద్ ఖుర్షీద్ పాషా అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి జీవోను అందరికీ ఆన్లైన్ విధానంలో అందుబాటులో ఉండేలా, ఆన్లైన్ విధానంలో ఆర్టిఐ దరఖాస్తుల స్వీకరిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని ఆయన అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి లోక్ సభ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన అన్నారు. సమాచార హక్కు చట్టం రాజకీయ నాయకులు కూడా భాగస్వామ్యం కావాలని, ఆ దిశగా ప్రభుత్వాలు



చొరవ చూపాలన్నారు. కొందరు కేంద్రంలో ఇండియా కూటమిని ఓడించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. దీనిని మేధావి వర్గం ఆలోచన చేయాల్సి న అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎర్రమాధ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ప్లెక్సీలు తొలగింపు

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో మోటకొండూర్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల్లో గ్రామాలలో ప్లెక్సీలు వాల్ పోస్టర్లను గ్రామపంచాయతీ సిబ్బంది తొలగించేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా ప్లెక్సీలు ఏర్పాటు చేస్తే ఎన్నికల కోడ్ ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల అధికారులు తెలిపారు. రాజకీయ పార్టీ నేతలు సహకరించాలని కోరారు.



## గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా భూక్యా గణేష్

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం పుట్టగూడెం గ్రామానికి చెందిన భూక్య గణేష్ బీజేపీ పార్టీ అనుబంధమైన గిరిజన జిల్లా మోర్చా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. మంగళవారం జిల్లా అధ్యక్షులు అజ్మీరా కిషన్ నియామక పత్రం అందజేసి అభినందించారు.ఆయన మాట్లాడుతూ.. నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు చెప్పారు. గిరిజనుల సంక్షేమం పార్టీ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని గణేష్ చెప్పారు.



## ఎమ్మార్పిఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షునిగా చిన్నపంగి నాగరాజు

పెన్పహాడ్,19మార్చి,ప్రభాతవార్త:



ఎమ్మార్పిఎస్ తెలంగాణ సూర్యాపేట నియోజకవర్గ యువసేన అధ్యక్షులుగా చిన్నపంగి నాగరాజు మాదిగ ఎంపికయ్యారు.మంగళవారం ఎమ్మార్పిఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు యువసేన రాష్ట్ర కోఆర్డినేటర్ మంచాల యాదగిరి ఉత్తర్వుల ప్రకారం సూర్యాపేట నియోజకవర్గ యువసేన అధ్యక్షులుగా చిన్నపంగి నాగరాజు మాదిగను నియమిస్తున్నట్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతా బాబు మాదిగ ,జిల్లా అధ్యక్షులు పల్లేటి లక్ష్మణ్ మాదిగలు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడి పాపయ్య మాదిగ నాయకత్వాన్ని బలోపేతం చేసి ఎబిసిడి వర్గీకరణ సాధించేవరకు నియోజకవర్గంలో ఉన్న యువతను ఉద్యమంలో భాగస్వాములు అవుతామని పేర్కొన్నారు. మాదిగల విద్య,ఉద్యోగ,రాజకీయ,ఆర్థిక సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలని పిలుపునిచ్చారు.నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు పల్లేటి లక్ష్మణ్ మాదిగ,జిల్లా ప్రధాన కార్యదర్శి గూడపురి ఉపేందర్మాదికలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుకు జానయ్య మాదిగ,దుబ్బ రమేష్ మాదిగ, వంగాల వెంకన్న, రావూరి విజయభాస్కర్, బాణాల అబ్రహం, ఎమ్మెస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మామిడి కృష్ణ,ఒగ్గు వినోద్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్పార్టీ సీనియర్ నాయకుడు మార్గం రామచంద్రయ్య మృతి

నూతనకల్,19మార్చి,ప్రభాతవార్త:

మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్పార్టీ సీనియర్ నాయకులు మార్గం రామచంద్రయ్య అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు.తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటి



చైర్మన్ తీగల గిరిధర్రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్రెడ్డిలు రామచంద్రయ్య మృతదేహంపై పార్టీ జెండాను కప్పి పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.సంతాపం తెలిపినవారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు కట్ట మల్లారెడ్డి, దరిపెల్లి వీరన్న, మండల నాయకులు మడ్డి లింగయ్యగౌడ్,ఉప్పులు పాపయ్య,మాజి ఎంపిపి గోరుగంటి మోహన్రావు, మాజి ఎంపిపి నూకబత్తిని జానయ్య, వీరబోయిన లింగయ్యయాదవ్,బోల్లెద్దు నాగయ్య, తదితరులు ఉన్నారు.

## తుర్కపల్లి మండల నూతన బీజేపీ అధ్యక్షుని సన్మానించిన నాయకులు

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం బీజేపీ నూతన అధ్యక్షుడు బానోత శత్రు నాయక్ను తుర్కపల్లి మండల నాయకులు మంగళవారం సన్మానించారు. ఈ కార్య క్రమం లో అడ్వకేట్ పడాల శ్రీనివాస్, జక్కుల వెంకటేష్ యాదవ్, కానుగంటి భాస్కర్ యాదవ్, బూత్ అధ్యక్షుడు తాట కొండ నరసింహులు,నరేందర్ నాయక్, రాము నాయక్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కల్గియుండాలి

- జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి
- ప్రీ పోల్, పోల్ డే, పోస్ట్ పోల్ నిర్వహించాల్సిన విధులను కట్టుదిట్టంగా అమలు చేయాలి
- సెక్టార్ అధికారులు, పోలీసులు ముందస్తుగా పోలింగ్ కేంద్రాల రూట్లను తనిఖీ చేయాలి





**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** రాబోయే పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర కీల పాత్ర పోషించాల్సి ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. మంగళవారం సమ్మకృత కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై సెక్టార్ అధికారులు, పోలీసు అధికారులతో జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ప్రతి ఎన్నికను కొత్త ఎన్నికగా మాత్రమే మనం పరిగణించాలని ఎన్నికల కమిషన్ కేటాయించిన విధులు ఎటువంటి అలసత్వం వహించకుండా సంపూర్ణంగా పూర్తి చేయాలని ఎన్నికల సందర్భంగా చిన్న పొరపాటు జరిగిన పరిణామాలు తీవ్రంగా ఉంటాయిని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 547 పోలింగ్ కేంద్రాలకు 57 సెక్టర్ల పరిధిలో వస్తాయని సదురు పోలింగ్ కేంద్రాలలో సజావుగా పోలింగ్ జరిగేల సెక్టార్ అధికారులు బాధ్యత వహించాలని వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాల రూట్‌లను ముందస్తు పోలీసు అధికారులతో కలిసి పరిశీలించాలని అన్నారు. అర్హులైన వారికి ఓటర్ జాబిత పేర్లు నమోదు చేయడం నుంచి క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు మాక్ పోల్ నిర్వహణ పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతుల కల్పన సకాలంలో పోలింగ్ రిపోర్టులో అందజేయాలని అన్నారు. రిజ్వర్ ఈవిఎం యంత్రాల నిర్వహణ పోలింగ్ సమయంలో ఈవిఎం యంత్రాలు మొరాయిస్తే వెంటనే నూతన ఈవిఎం యంత్రం ఏర్పాటు చేయడం వంటి అనేక బాధ్యతలను సెక్టార్ అదికారుల నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రతి ఒక్క సెక్టార్ అధికారి తెలుసుకొని వాటి ప్రకారం పారదర్శకంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ అదేశించారు. ఎన్నికల నిర్వహణలో అధికారులు ప్రీ పోల్, పోల్‌డే, పోస్ట్ పోల్ డే పాటించాల్సి విధులపై పూర్తి అవగాహన కలిగియుండాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించే సమయంలో నిబందనలపై ఏమాత్రం పట్టు కోల్పోయిన ఇబ్బందులు ఎదురవుతాయని ఒకటి రెండు సార్లు ప్రతి అంశాన్ని కుణ్ణంగా తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు. రాబోయే వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని, సెక్టార్ అధికారుల ముందుస్తుగా వారి పరిదిలో పోలింగ్ కేంద్రాల పరిశీలించి ర్యాంపు త్రాగు నీటి సౌకర్యం, టాయిలెంటు విద్యుత్ సౌకర్యం వెలుతురు మొదలగు ఏర్పాట్లు పరిశీలించాలని అదే విధంగా పోలింగ్ నాడు అవసరమైన మేర త్రాగు నీరు ఓటర్లకు నీడ కల్పించేలా టెంట్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎన్నికల పోలింగ్ సమయంలో మాక్ పోల్ నిర్వహణ, సకాలంలో పోలింగ్ ప్రారంభించడం ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాల నివేదిక సమర్పించడం, పోలింగ్ అనంతరం రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని అనాన్నరు. ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలని అన్నారు. భారత ఎన్నికల కమిషన్ జారి చేసిన మార్గదర్శకాల ప్రకారం ఈవిఎం యంత్రాలలో ప్రోటోకాల్ పాటించాలని అన్నారు. ఈవిఎం యంత్రాలను ప్రభుత్వ వాహనాలలో తరలించాలని అన్నారు. రిజ్వర్ ఈవిఎంలకు తప్పనిసరిగా స్టికర్లు ఉండాలని అన్నారు. ఎస్పి అఖిల్ మహాజన్ మాట్లాడుతూ ఎన్నికల విధుల నిర్వహిచే సమయంలో నియమ నిబందనలపై అధికారులకు పట్టు ఉండాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా నిర్వహించే తనిఖీలలో ప్రజలతో మార్యదగా ప్రవర్తించాలని అన్నారు. విధి నిర్వహణలో ఎటువంటి అలసత్వం వహించవద్దని అన్నారు. గత ఎన్నికల సందర్భంగా అధికంగా ఇబ్బందులు వచ్చిన ప్రాంతాలను పోలింగ్ కేంద్రాల పరిధి గుర్తించి నివేదిక సమర్పించాలని అన్నారు. సదురు పోలింగ్ కేంద్రాలను క్రిటికల్ పోలింగ్ కేంద్రాల కింద పరిగణించి అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గౌతమి, ఖీమ్యానాయక్, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవో రమేష్, రాజేశ్వరి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ మాసం నేపథ్యంలో
# అవసరమైన ఏర్పాట్లు చేయాలి



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రంజాన్ మాసం నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. జిల్లాలోని మసీదుల వద్ద పారిశుద్ధ్యం పాటించాలని, మసీదుకు వచ్చే రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేయాలని, మసీదు చుట్టూ పక్కల ఉన్న వీధి లైట్లు, హైమాస్ట్ లైట్లు వెలగాలని, ఇఫ్తార్ నేపథ్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, రంజాన్ పర్వదినం నాడు ఈద్గా, మసీదుల వద్ద చెత్త తొలగించే విధంగా ఏర్పాట్లు చేయాలని, వర్షాల నేపథ్యంలో నీరు నిల్వ ఉండకుండా ప్రత్యేక బృందాలను సిద్ధం చేయాలని కలెక్టర్ మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీ శాఖలను ఆదేశించారు. రంజాన్ నెల సందర్భంగా తాగునీరు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, పైప్‌లైన్ లేని ప్రాంతాలలో అదనపు నీటి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని, నీటి సరఫరాలో ఎక్కడా లీకేజీలు, కలుషితం కాకుండా చూసుకోవాలని, విద్యుత్ శాఖ అధికారులు నిరంతరం విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని, రంజాన్ పండుగ నాడు అదనపు పాలు అందుబాటులో ఉండాలని, గ్యాస్ రిఫిల్లింగ్ కొరత రాకుండా చూడాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## ప్రశాంతంగా జరుగుతున్న 10వ తరగతి పరీక్షలు

- అదనపు కలెక్టర్ జి.వి.శ్యాంప్రసాద్ లాల్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని అదనపు కలెక్టర్ జి.వి. శ్యాంప్రసాద్ లాల్ తెలిపారు. మంగళవారం అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ ఎన్టీపీసీలోని సెయింట్ క్లెయిర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. జిల్లాలో 45 పరీక్ష కేంద్రాలలో నిర్వహించిన పదవ తరగతి హిందీ పరీక్షల్లో 7712 మంది విద్యార్థులకు గాను 7,705 మంది విద్యార్థులు హాజరు కాగా, 99.9శాతం హాజరు నమోదు అయినట్లు తెలిపారు. 10వ తరగతి పరీక్షల నిర్వహణ తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని, మంగళవారం నాడు 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 16 పరీక్ష కేంద్రాలను, జిల్లా స్థాయి పరిశీలకులు 6 పరీక్ష కేంద్రాలను, డీఈఓ 7 పరీక్ష కేంద్రాలను సందర్శించారని, మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని, హిందీ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# కరెంట్ షాక్‌లు.. మృత్యుఒడిలోకి వన్యప్రాణులు

- అంతరించిపోతున్న అటవీ జంతువులు - పరిరక్షించని అటవీ అధికారులు
- వేటగాళ్ల ఉచ్చులకు బలవుతున్న మూగజీవులు
- స్థానికంగా నివాసం ఉండని అధికారులు - శని, ఆదివారాల్లో అడవిలో వేట
- ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు



**కోనరావుపేట, ప్రభాతవార్త:** కాలక్రమేణ అటవీ సంపదతో పాటు అటవీజంతువులు కాలగర్భంలో కలిసిపోయే పరిస్థితులు దాపురించాయి. భవిష్యత్తు తరలాలకు అందించాల్సిన సంపద, జంతువులను మనమే వాటి ప్రాణాలు తీస్తున్నాం. వన్యప్రాణులను కాపాడాల్సిన అటవీ అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇదే అదునుగా భావించిన వేటగాళ్ల శని, ఆదివారాల్లో అడవిలో వేటను ముమ్మురం చేస్తున్నారు. కరెంట్ షాక్‌లు, ఉచ్చులు పెట్టి వన్యప్రాణుల ప్రాణాలను బలితీసుకుంటున్నారు. మృతి చెందిన అటవీ జంతువుల మాంసాన్ని వేటగాళ్లు పట్టణాలు, పల్లెల్లో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇదంతా అటవీశాఖ అధికారులకు తెలిసిన చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కించడం పై పలు అనుమానాలకు తావిస్తోంది. గత కొంత కాలంగా కోనరావుపేట మండలంలోని అటవీ ప్రాంతంలో వన్యప్రాణులను సంహరించడం అలవాటుగా మారింది. అందులో భాగంగా నిమ్మపల్లి, ఎగ్లాస్‌పూర్, వట్టిమల్ల, మరిమడ్ల, శివంగాళపల్లి, ధర్మారం, మల్లాపేట, కోనరావుపేట గ్రామాల్లో శని, ఆదివారాల్లో వేటగాళ్లు ఉచ్చులు బిగించడంతో పాటు కరెంట్ షాక్‌లు పెడుతున్నారు. అందులో భాగంగా మూడు రోజుల క్రితం శివంగాళపల్లి గ్రామ శివారులోని బొల్లి బంద అటవీ ప్రాంతం సమీపంలోని కొందరు పంట పొలాల వద్ద అమర్చిన కరెంట్ తీగలకు తాకిన మనుబోతు కరెంట్ షాక్ గురై మృతి చెందింది. దాదాపుగా యాభై కిలోల పైనా ఉండే మనుబోతు మృతి చెందిగా, కొందరు వ్యక్తులు దాని నుంచి కొంత మాంసంను తీసుకొని అటవీ సమీపంలో ఉన్న బావిలో పడేసినట్లు సమాచారం. పంట పొలాలను జంతువుల బారి నుంచి కాపాడుకునేందుకు పొలాల చుట్టూ కరెంట్ తీగలకు అమర్చి, కరెంట్ షాక్‌లు పెడుతున్నారు. తాగు నీటి కోసం వచ్చిన జంతువులు షాక్ తగిలి మృతి చెందుతున్నాయి. చిన్న జంతువులైతే మృతి చెందడంతోనే, దాని మాంసంను విక్రయించుకుంటున్నారు. దానికి తోడు మరి కొందరు వేటగాళ్లు ఉచ్చులతో పాటు నాటు బాంబులు పెట్టి, వన్యప్రాణులను ప్రాణాలను హరిస్తున్నారు. అందులో భాగంగా పదిహేను రోజుల క్రితం మరిమడ్ల అటవీ ప్రాంతంలో అటవీ జంతువుల కోసం పెట్టిన నాటు బాంబును గెదె తినడంతో పూర్తిగా మూతి ప్రాంతం దెబ్బతింది. కొద్ది రోజులకు గెదె కూడా మృతి చెందింది. అంతకుముందు అటవీ ప్రాంతంలో అదే మరిమడ్ల ప్రాంతంలో ట్రాక్టర్‌తో దున్నేందుకు వెళ్లిన వ్యక్తికి సైతం కరెంట్ షాక్ తగిలి మృతి చెందిన ఘటన తెలిసిందే. ఈ విషయాన్ని పోలీసులు సీరియస్‌గా తీసుకోని, ఉచ్చులు బిగించిన వేటగాళ్లను గుర్తించి, జైలుకు పంపించిన ఘటనలు ఉన్నాయి. కొద్ది రోజులు సదుమణిక వేటగాళ్ల వేట తిరిగి మళ్లీ ప్రారంభమైంది. ఇటీవల వేటగాళ్లు అటవీ ప్రాంతంలో కుక్కలతో వేట ప్రారంభించడంతో వాటి బారి నుంచి తప్పించుకోని కోనరావుపేట, మరిమడ్ల గ్రామాల్లో చుక్కల దుప్పిలు పరుగులు పెట్టినాయి. వాటిని పట్టుకోని తిరిగి అటవీ అధికారులు అడవిలో వదిలిపెట్టారు. వీటిని పరిరక్షించాల్సిన అటవీ అధికారులు సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో ఉంటూ, ప్రభుత్వ కార్యాలయాలకు టైం ప్రకారం వచ్చి వెళ్లినట్లు, వీరు కూడా వెళ్లుతున్నారు. వేటగాళ్లు వన్యప్రాణులు తీసిందుకు వీరు వచ్చే సమయాన్ని పూర్తిగా గమనించి, శని, ఆదివారం రోజుల్లో సాయంత్రం పూట ఉచ్చులు, పంజాలు, మీటులు, కరెంట్ షాక్‌లు పెట్టి, తెల్లవారుజామునా నాలుగు గంటల సమయంలో తీసివేస్తున్నారు. ఆ సమయానికే జంతువులు వాటికి బలి అవుతున్నావు. అధికారులు మధ్యహ్నం పూట అడవిలోకి వెళ్లె సరికి, వేటగాళ్ల పని చేసుకోని వెళ్లుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, సిబ్బంది స్థానికంగా ఉండి, వేటగాళ్ల కరెంట్ షాక్‌లు, ఉచ్చులకు బలికాకుండా పకడ్బంది చర్యలు తీసుకోవాలని, వేటగాళ్ల పై కేసులు నమోదు చేసి జైల్లకు పంపిస్తేనే మరోసారి ఇలాంటి ఘటనలకు పాల్పడరని వన్యప్రాణుల ప్రేమికులు కోరుతున్నారు. ఉన్నతాధికారులు దృష్టి సారించి, వన్యప్రాణులకు సంరక్షణ కల్పించి, అటవీ సంపదను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ దరఖాస్తుల గడువు పెంపు

- జీఎంలు ఆర్జీ-3.ఏపిప



**రామగిరి-ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్యాభివృద్ధి కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఇట్టి పొందడానికి ఆసక్తి గల నిరుద్యోగ యువతీ, యువకుల నుండి దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 30వ తేదీ వరకు పెంచినట్లు ఆర్జీ-3 ఏరియా జీఎం ఎన్ సుధాకర్ రావు, ఏపిప జీఎం కే వెంకటేశ్వర్లు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. సింగరేణి పరిసర గ్రామాల నిరుద్యోగ యువతీ, యువకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ రీజనల్ డైరెక్టర్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్, తెలంగాణ స్టేట్ మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎడిటర్ పెన్యూర్‌షిప్ సహకారంతో మొత్తం 38 వృత్తి కోర్సులలో శిక్షణ ఇవ్వబడునని ఇందులో కాస్మోటాలజీ(మహిళలకు మాత్రమే), డ్రోన్ టెక్నీషియన్, సోలార్ టెక్నీషియన్, సెల్ టెక్నీషియన్, టూవీలర్ మెకానిక్, ఆర్క్ అండ్ గ్యాస్ వెల్డింగ్, కంప్యూటర్ డిటిపి, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ కోర్సులతో పాటు మొత్తం 38 కోర్సులకు దరఖాస్తు ఆహ్వానించడం జరిగిందని అన్నారు. ఇట్టి దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 30వ తేదీ వరకు పెంచినట్లు వారు తెలిపారు. కాస్మోటాలజీ కోర్సుకు ఏలాంటి విద్యార్హత అవసరం లేదని, ఇతర కోర్సులకు డిగ్రీ, డిప్లొమా, ఐటిఐ, పదవ తరగతి పాసై ఉండాలన్నారు. ఒక్కొక్క బ్యాచ్ లో 20 మందికి శిక్షణ ఇవ్వబడుతుందని అన్నారు. రామగుండం-3, ఏపిప ఏరియాలకు చెందిన 18 నుండి 42 ఏళ్ళ వయసున్న నిరుద్యోగ యువతీ, యువకులు తమ దరఖాస్తులను సమీప ఎంవీటీసీ కార్యాలయం నందు నేరుగా తేది మార్చి 30 లోపు సమర్పించాలని తెలియజేశారు. ఇట్టి అవకాశాన్ని ఆర్జీ-3 పరిసర గ్రామాల యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని జీఎంలు తెలియజేశారు.